
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 270 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | సోమవారం 22 డిసెంబర్ 2025


## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



- ఆర్ఎస్ఎస్ సంస్థ చీఫ్ మోహన్ భగవత్
- ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది.
- సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారు
- "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు
- కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది".

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!



- నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ముర్ము సంతకం
- దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది
- మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది



## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన

## తెలంగాణలో మరో ఎన్నికలకు నగారా!

### ఫిబ్రవరిలో నోటిఫికేషన్..?

- తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హీట్ ముగియడంతో ఇప్పుడు అందరి ఫోకస్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై పడింది.
- ఈ ఎన్నికల ప్రక్రియ మొదలైతే మళ్లీ గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మొదలుకానుంది.
- అటు మున్సిపల్ ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది.
- వీటిని ఎప్పుడు నిర్వహిస్తారనేది హాట్‌టాపిక్‌గా మారింది

హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది - మిగతా3లో





## ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

- కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం
- ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు
- మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి
- "భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది
- ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

హైదరాబాద్

భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం 2025 కార్యక్రమాన్ని - మిగతా3లో



## ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

- ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్
- ఇన్‌సైడ్ స్టోరీ ఇదేనా?
- హాట్ టాపిక్‌గా ప్రియాంకా గాంధీతో పీకే భేటీ
- నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే ప్రధాన చర్చ
- ఇండియా కూటమిలో జన్ సురాజ్ చేరుతుందనే అంచనాలు

## రాష్ట్రపతి నిలయంలో గ్రాండ్‌గా 'ఎట్ హోమ్'..

గవర్నర్, సీఎం సహా మంత్రుల హాజరు

తేనీటి విందుతో పాటు పసందైన తెలంగాణ వంటకాలకు అతిథులు ఫిదా



## కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?



- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా?
- రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు
- కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయి
- కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమే..

హైదరాబాద్

కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా? అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని మహేష్‌గౌడ్ మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలను నెరవేర్చామన్నారు మహేష్‌గౌడ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు - మిగతా3లో




## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం


- 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'
- "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది
- అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి
- ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు
- అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది

## రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

- సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- సమైక్య పాలనలో అత్యంత వివక్షకు గురైన జిల్లా.. మహబూబ్‌నగర్ జిల్లా
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు
- నీ ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్
- ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారు
- పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతాం

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటే తెలంగాణ పాలిట పెను శాపంగా మారిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ముఖ్యంగా సమైక్య పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమైక్య అంధ్రప్రదేశ్‌లో అత్యంత వివక్షకు గురైన జిల్లా పాత మహబూబ్‌నగర్ జిల్లా అని తెలిపారు. ' కృష్ణా జిల్లా ప్రవేశించేదే మహబూబ్‌నగర్ జిల్లా. 300 కి.మీ. కంటే ఎక్కువ - మిగతా3లో



# ‘పంచాయతీ చట్టాలు అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా ఉండాలి’

అఖిల భారత పంచాయత్ పరిషత్ 18 వ జాతీయ మహాసభల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో గదగ్ మహాత్మా గాంధీ రూరల్ డెవలప్మెంట్ & పంచాయతీ డెవలప్మెంట్ యూనివర్సిటీ లో జరిగిన సభలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జనరల్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రా అధ్యక్షులు వీ. చిదంబర రెడ్డి ప్రసంగిస్తూ...స్థానిక సంస్థల అవశ్యకతను, సర్పంచుల విధులు, నిధులు, విడుదల పై చర్చించి 2011 సెన్సెస్ ప్రకారం కేంద్ర నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్నారని, అప్పటి జనాభా అవసరాలకు, ఇప్పుటి 2025. జనాభా అవసరాలకు సరిపడా సదుపాయాలకు 4 రెట్లు పెరిగినది కావున గ్రాంట్ 4 రెట్లు పెంచవలసిన అవసరం ఉందని, ఇండియా 1 అని నాయకులు మాటలు చెప్తున్నారని, దేశం అంతా పంచాయతీ చట్టాలు ఒకే రకంగా ఉండాలని, అయితే ఒకో రాష్ట్రం లో ఒక విధంగా అమలు చేస్తున్నారని, కేరళ రాష్ట్రంలో మాత్రమే సర్పంచుల విధులు చాలా బాగున్నాయని, గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉద్యోగులు, వారి జీతాలు, పని తీరు సర్పంచుల ఆదేశాలు మేరకే జరుగుతాయని.గ్రామాలకు మీూ,వీూ నిధులు వినియోగించాలి అంటే గ్రామ సభ, సర్వ సభ్య సమావేశం లో



పంచాయతీ రిజల్యూషన్ ద్వారా అధికారులు నడుచుకుంటారు. స్థానిక సంస్థలలో (సర్పంచి /ఎంపిటిసి/కౌన్సిలర్/జడ్పీటీసీ/కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కనీస విద్యార్థత ఉండేలా చట్టం తేవాలని, గౌరవ వేతనం దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని,మీూ,వీూ,మీూజ లకు పింఛను రిటైర్డ్ అయినాక స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇచ్చే చట్ట సవరణ చేయాలని , గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి గౌ.శ్రీ.సా జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి గ్రామంలో సచివాలయం, హాస్పిటల్, రైతు భరోసా,గ్రంథాలయం, డైరీల సముదాయాలు ఏర్పాటు చేసి దాదాపు ప్రతి గ్రామంలో 11 నుంచి 13 మంది ఉద్యోగులు పని చేసేలా చేశారు. ప్రతి రోజూ ఈ సముదాయాలకు వందల సంఖ్యలో ప్రజలు తమ అవసర నిమిత్తం వందలాదిగా వచ్చేవారు. ప్రభుత్వం మార్పు వల్ల, ఇప్పటి ప్రభుత్వశీ ఉద్యోగులను కుదించి మరీ అన్యాయంగా ఒకరో, ఇద్దరో వస్తున్నారు. ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటుందని, ఉద్యోగులను నియామకం చేయాలని. పై విషయాల పై కమిటీ చర్చించి.. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి గారి దృష్టి కి మరియు ప్రధాన మంత్రి గారిని మనం కలవాల్సిన అవసరం ఉందని అఖిల భారత పంచాయత్ పరిషద్ అధ్యక్షులు, మాజీ యూనియన్ మినిస్టర్ శ్రీ సుభోద్ కాంత్ సహాయి గారిని కోరగా.. సభలో అందరూ సహకారం అందిస్తామని చెప్పారు

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లాదేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ‘ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్‘ 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. “అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్




చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి.“

**‘ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది‘**

“కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది.“ అని నరేంద్ర మోదీ అన్నారు.

**అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు**

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే ‘పరీక్షా పే చర్చ‘లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.

**పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?**

తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. “ఇది కూడా ఒక ప్రశ్నేనా?” అన్నారు. “కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?” అని ప్రియాంక పేర్కొన్నారు.

**ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?**

ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.

**ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?**

ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.

**ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్**

ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని ‘ఈటీవీ భారత్’ పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.

**జనవరి 15లోగా పీకే కీలక నిర్ణయం**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని తెలుస్తోంది.

**తగిన సమయం వచ్చాకే ఇతర రాష్ట్రాలకు జన్ సురాజ్**

“జన్ సురాజ్ పార్టీని దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రాల వాళ్లు ఈవిషయంపై పీకేకు విన్నపాలు చేశారు. కానీ ఆ విషయంలో మేం తొందరపడం. తొలుత మా ఫోకస్ మొత్తం బిహార్ రాష్ట్రంపైనే ఉంటుంది. తగిన సమయం వచ్చినప్పుడే బిహార్ అవతల జన్ సురాజ్ పార్టీని విస్తరిస్తాం. ఇటీవలే బిహార్ ఎన్నికల్లో మా పార్టీ ఓటమికి గల కారణాలను తెలుసుకుంటున్నాం. వాటిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణను రెడీ చేసుకుంటాం. మేం మా అసెంబ్లీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించాం. కనీసం రెండున్నర నెలల ముందే అభ్యర్థులను మేం ప్రకటించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. మా పార్టీ ఇప్పుడు బిహార్‌లో బ్లాక్ స్థాయిలో బలంగా ఉంది. జన్ సురాజ్ పార్టీకి ఓట్లు వేస్తే ఆర్‌జేడీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనే భయాన్ని ఎన్నికల టైంలో వ్యాపింపజేశారు. ఇది మా పార్టీకి ప్రతికూలించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి సరిగ్గా కొన్ని రోజుల ముందు కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలను నీతీశ్ సర్కారు జమచేసింది. తద్వారా ప్రజలను ప్రలోభపెట్టింది. దీనిపై మేం హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నాం“ అని జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి తెలిపారు.


**పీకే, కాంగ్రెస్ మధ్య గ్యాప్ పెంచిన ‘2022‘**

ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా చాలా ఫేమస్ అయ్యారు. ఆయన సలహాలు పొందిన చాలా ప్రాంతీయ పార్టీలు ఆశించిన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆయన ఐడియాలు కలిసి రాలేదు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీలతో పీకే ఏర్పాటు చేయించిన కూటమి సక్సెస్ కాలేకపోయింది. అయినప్పటికీ విపక్ష కూటమిలోని అన్ని పార్టీలతో పీకేకు మంచి సంబంధాలే ఉండేవి. ఈక్రమంలో 2021 సంవత్సరంలో కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమైన పీకే, మొత్తం పార్టీని పునర్ వ్యవస్థీకరణ చేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ అగ్రనేతలతో దీనిపై ఆయన చర్చించారు. చివరకు 2022 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను ప్రియాంకాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో సోనియాగాంధీకి పీకే సమర్పించారు. అవసరమైతే తాను కూడా కాంగ్రెస్‌లో చేరుతానని అప్పట్లో పీకే ప్రతిపాదించారు. కానీ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను సోనియా తిరస్కరించారు. ఈవిధంగా పీకే, కాంగ్రెస్ పార్టీ మధ్య గ్యాప్ ఏర్పడిందని అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చాయి.

**పీకే టార్గెట్స్ ఇవేనా ?**

ఈనేపథ్యంలో 2026లో జరగబోయే నాలుగు కీలకమైన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్‌తో పీకే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈవిషయంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తితో ఆయన ఉన్నారు. ఇందుకోసం ప్రియాంకాగాంధీ ద్వారా మార్గాన్ని సుగమం చేసుకునే ప్రయత్నంలో పీకే ఉన్నట్లు సమాచారం. భవిష్యత్తులో బిహార్‌లో విపక్ష ఇండియా కూటమితో కలిసి బీజేపీపై రాజకీయ పోరాటం చేయాలనే ఆలోచన కూడా పీకేకు ఉందని అంటున్నారు.

## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందంటుంటారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. “చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది“. అని ఆయన తెలిపారు. సంఘ్ ప్రజలను ఉన్నతమైన వ్యక్తులుగా మారేలా చేస్తోందని వారిలో నైతిక విలువలు పెంపొందించేలా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. తద్వారా వారు భారతదేశ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. సంఘ్ కార్యకలాపాలన్ని దేశం బాగు కోసం హిందు సమాజ రక్షణ కోసం ఉంటాయి. అయితే చాలా మంది సంఘ్‌ను ముస్లిం వ్యతిరేకిగా భావిస్తారని కాని అది అవాస్తవమని తెలిపారు. భారత్ మరోసారి విశ్వగురుగా మారుతుందని ఆ విధంగా సమాజాన్ని రూపొందించడం ఆర్ఎస్ఎస్ బాధ్యతని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!




మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ గ్రామ్ బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ఆదివారం ముర్ము సంతకం చేశారు. దాంతో.. దాంతో.. దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం ఆ బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు. ఈ కొత్త స్కీమ్‌లో పని దినాలతో పాటు వేతనం కూడా పెంచిన విషయం తెలిసిందే. ఇదివరకూ 100 రోజులున్న పని దినాలను 125కు, కనీన వేతనాన్ని కూడా రూ.240కి పెంచారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిహాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇకనుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు..



భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది. కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. సీపీ రాధాకృష్ణన్, జిష్ణుదేవ్‌వర్మ, శ్రీధర్‌బాబు ఒకే వేదికపై ధ్యానం చేశారు. డిసెంబరు 21ను ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రకటించిందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం, యోగాలో భారత్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. మన దేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రమని, వికసిత్ భారత్‌లో ఆర్థిక అభివృద్ధే కాదని, దేశ శాంతి కూడా భాగంగా ఉంటుందని పేర్కొన్నారు. హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. శాంతి, సామరస్యం, ఆధ్యాత్మికతను ఈ సంస్థ ప్రోత్సహిస్తోందని అన్నారు. అందరూ ధ్యానం చేసేలా శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు కమలేష్ డి పటేల్ (దాజీ) చొరవ చూపుతున్నారని తెలిపారు. “భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి. డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా యూఎన్‌వో ప్రకటించింది. యోగా, ధ్యానం చేయడంలో భారత్ ఎప్పుడూ ముందుంటుంది. భారతదేశం ఓ ఆధ్యాత్మిక కేంద్రం. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారు. వికసిత్ భారత్‌లో ఆర్థికాభివృద్ధే కాదు, దేశ శాంతి భాగంగా ఉంటుంది.“

**వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం**

ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చన్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వేదాలు ,ఉ పనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావించాయని తెలిపారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించవచ్చని దాజీ వివరించారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని అన్నారు. రాత్రి 8 గంటలకు కన్హా శాంతివనం వేదికగా వర్చువల్ ద్వారా లక్ష మందితో ధ్యానం చేయిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ ధ్యానం కోసం ఎవంఝ్ఞ్‌అశీఅఝఎ.స్త్రశ్రీశీఝశ్రీ/వఅ లో లాగిన్ అవ్వండి. “ధ్యానం వల్ల అన్నింటిని జయించవచ్చు. వేదాలు , ఉపనిషత్తులు, భగవద్గీత ధ్యానం గురించి ప్రస్తావించాయి. ప్రజలందరూ పరస్పర సహకారంతో శాంతితో మెలగాలి. భగవద్గీతలోనూ ధ్యానం గురించి, వాటి ప్రయోజనాల గురించి ప్రస్తావన ఉంది.“- జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ గవర్నర్ మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుంది : ధ్యానంతో ప్రశాంతంగా ఉండొచ్చని కమలేశ్ డి.పటేల్ (దాజీ) అన్నారు. ధ్యానం ద్వారా ఒత్తిడి, ఆందోళనను జయించొచ్చని తెలిపారు. మనసు కేంద్రంగా ధ్యానం చేస్తే సత్ఫలితాలు ఉంటాయని, మనసు ప్రశాంతంగా ఉంటే ఏకాగ్రత వస్తుందని అన్నారు. తద్వారా సునాయాసంగా విజయాలు సాధించొచ్చని, ధ్యానం చేశాక వచ్చే మార్పును మనం గమనించొచ్చని తెలిపారు. 170 దేశాలు ఇవాళ మెడిటేషన్ జరుపుతున్నాయని, 2,600 మెడిటేషన్ సెంటర్లలో మెడిటేషన్ చేస్తున్నారని వివరించారు

**ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటంటే?**

జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవచ్చు.

మానసిక ఒత్తిడి జయించవచ్చు.

నిత్య సాధనతో ఆటపాటలు, చదువులో రాణించవచ్చు.

నిద్రలేమిని అధిగమించవచ్చు.

పిల్లల్లో ఓపిక, క్రమశిక్షణ, సహనం అలవడుతుంది.

రక్తపోటు, గుండె జబ్బులు, ఇతర అనారోగ్య సమస్యలు అధిగమించవచ్చు.

## రాష్ట్రపతి నిలయంలో గ్రాండ్‌గా 'ఎట్ హోమ్'..

హైదరాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం సందడిగా సాగుతోంది. ఎట్ హోమ్ కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రులు హాజరయ్యారు. తేనీటి విందుతో పాటు పసందైన తెలంగాణ వంటకాలకు అతిథులు ఫిదా అయ్యారు. చక్కని ఆతిథ్యం ఇచ్చారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. సికింద్రాబాద్ పరిధి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం ఘనంగా సాగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏర్పాటు చేసిన తేనీటి విందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, స్పీకర్ ప్రసాద్ రావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు. ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి వేసవిలో సిమ్లాలో విడిది చేస్తారు. అలాగే శీతాకాల విడిది కోసం హైదరాబాద్‌లో పర్యటిస్తారు. ఈ క్రమంలోనే ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము డిసెంబర్ 17వ తేదీన భాగ్యనగరానికి వచ్చారు. సికింద్రాబాద్ పరిధి బొల్లారంలోని రాష్ట్రపతి భవన్‌లో బస చేశారు. హైదరాబాద్ వేదికగా పలు అధికారిక కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. బొల్లారంలో నిర్వహించిన ఎట్ హోం కార్యక్రమంలో గవర్నర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,పలువురు ప్రముఖులతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆత్మీయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా తేనేటి విందుతో పాటు పసందైన తెలంగాణ వంటకాలు హైలైట్‌గా నిలిచాయి. చక్కని ఆతిథ్యం ఇచ్చారని అధికారులు, సిబ్బందిని రాష్ట్రపతి అభినందించారు. ఇక పలు రంగాలకు చెందిన ప్రముఖులను కూడా ఎట్ హోం కార్యక్రమానికి రాష్ట్రపతి ఆహ్వానించారు. ఆహ్లాదకర వాతావరణంలో అతిథులంతా ఆత్మీయంగా గడిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అతిథులు ధన్యవాదాలు, అభినందలు తెలిపారు.

## 'కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?'

-మొదటిపేజీ తరువాయి




మహేష్ గౌడ్. కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయన్నారు. వృథా ప్రాజెక్టుల కోసం కేసీఆర్ అనవరసరప ఖర్చు చేశాడని, తామ కేసీఆర్ అసెంబ్లీకి రావాలని కోరుకుంటన్నామన్నారు. అప్పులపై కేసీఆర్ ఏం సంజాయిషీ ఇస్తారో చూద్దామన్నారు. ప్రతిపక్షాలు ఉండాలని కాంగ్రెస్ కోరుకుంటుందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో తాము 70 శాతం సీట్లు గెలిచామని, మరి బీఆర్ఎస్ ఎక్కడుంది?అని ప్రశ్నించారు మహేష్ గౌడ్.

## తెలంగాణలో మరో ఎన్నికలకు నగారా..!

-మొదటిపేజీ తరువాయి

చర్చనీయాంశంగా మారింది. అయితే ఓటర్ల సమగ్ర సవరణ జాబితా సిద్ధం చేయాల్సి ఉండటం వల్ల ఈ ఎన్నికల నిర్వహణ ఆలస్యమవుతోంది. వచ్చే ఏడాది జనవరి తొలి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం సమగ్ర సవరణ జాబితా విడుదల చేసే అవకాశముంది. ఈ జాబితా ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ న్యాయపరమైన చిక్కుల వల్ల ఆగిపోయాయి. ఓటర్ల సవరణ జాబితా వచ్చిన తర్వాత ఈ ఎన్నికలను నిర్వహించనున్నారు. ఓటర్ల సవరణ జాబితా అందిన తర్వాత వార్డుల వారీగా ఓటర్ల విభజన చేయాల్సి ఉంటుంది. దీంతో జనవరి చివరి నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక ఫిబ్రవరిలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగే అవకాశముందని తెలుస్తోంది. అలాగే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాల్సి ఉంది. అయితే మున్సిపల్ వార్డుల విభజనకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం ఇంకా ఈసీకి అందించలేదు. ఈ ప్రక్రియ పూర్తైన తర్వాత మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశముంది. దీంతో ఫిబ్రవరిలో మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశముందని సమాచారం. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన జోష్‌లో కాంగ్రెస్ ఉండగా.. రాబోయే ఎన్నికల్లో కూడా గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్ భావిస్తోంది.

# రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు

-మొదటిపేజీ తరువాయి

పారేది కూడా మహబూబ్‌నగర్ జిల్లాలోనే. అయినా కూడా అప్పటికి 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ కానీ.. సుమారు 20 ఏండ్లు పాలించిన టీడీపీ కానీ.. పాలమూరు తిరిగి కోలుకోలేని దెబ్బ కొట్టాయి.' అని కేసీఆర్ తెలిపారు. ' అప్పర్ కృష్ణా, భీమా, తుంగభద్ర ఎడమ కాల్వ ప్రాజెక్టుల ద్వారా ఆనాటికి 174 టీఎంసీలు పాలమూరు రంగారెడ్డికి రావాల్సి ఉండేది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటే తెలంగాణ పాలిట పెను శాపంగా పరిణమించింది. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగింది. ప్రతిపాదించబడిన ప్రాజెక్టులను మార్చకూడదు.. వాటిని కొనసాగించాలని ఎస్ఆర్‌సీ యాక్ట్ చెబుతుంది.. కానీ వాటిని కాదని మొత్తం క్యాన్సిల్ చేశారు. గోదావరి మీద దేవనూరు ప్రాజెక్టు, ఇచ్చంపల్లి రకరకాల ప్రాజెక్టులను అబాండ్ చేశారు. అందులో మహబూబ్‌నగర్‌కు తీవ్ర అన్యాయం జరిగింది. ' అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

**పాలమూరు ఎత్తిపోతలు కొత్త స్కీం కాదు**

' ఇవాళ మహబూబ్‌నగర్‌కు ఇచ్చే పాలమూరు ఎత్తిపోతలు కొత్త స్కీం కాదు.. గతంలోనే 174 టీఎంసీలకు రూపకల్పన జరిగింది. దీనిపై ఉద్యమం సమయంలోనే బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు వెళ్లామని గుర్తుచేశారు. కానీ రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరిస్తుంది కాబట్టి.. అప్పుడు మా వినతిని తిరస్కరించారు. సమైక్య పాలనలో పాలమూరుకు గంటెడు నీళ్లు అడిగినోళ్లు లేరు. అనంతరం బచావత్ సుమోటోగా 17 టీఎంసీలు జూరాలకు మంజూరు చేశారు. సాంకేతిక కారణాలు, ఇతరత్రా చూపించి జూరాల ఇక్కడి నుంచి ఎత్తగొట్టద్దు.. వేరే దగ్గర కట్టవద్దని ఒక కండిషన్ పెట్టారు. 1974-78 మధ్య కేటాయిస్తే దాన్ని పట్టించుకున్న వాళ్లెవరూ లేరు. అంజయ్య ముఖ్యమంత్రి అయ్యాక దానికి ఫౌండేషన్ స్టోన్ వేశారు. తెలంగాణ ప్రాజెక్టు కాబట్టి దాన్ని పట్టించుకోలేదు. ఒక అనాథలా బ్యారేజి వరకు కట్టేశారు. దానికి కాల్వలు లేవు.. నీళ్లు రావు.. పొలాలు పారయి.. కృష్ణా నది నీళ్లు వస్తాయి.. గేట్ల ద్వారా పోతాయి. 2001లో గులాబీ జెండా ఎగిరే దాకా ఇదే పరిస్థితి ఉంది.' అని కేసీఆర్ వివరించారు.

**నేను నిలదీస్తే చంద్రబాబు జూరాల కట్టాడు**

' చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మహబూబ్‌నగర్ జిల్లాను దత్తత తీసుకున్నాడు.. దాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెప్పి, ఇష్టమొచ్చినన్ని పునాది రాళ్లు వేశారు. ఉద్యమ సమయంలో ఈ పునాది రాళ్లపై మాట్లాడాను. ఈ పునాది రాళ్లు అన్ని ఎందుకు.. పట్టుకుని ఏడ్చేందుకా? వాటన్నింటినీ పట్టుకెళ్లి కృష్ణానదిలో అడ్డం వేస్తే చెక్‌డ్యామ్ అయినా అవుతదని చెప్పేవాడిని. ఒక్క డ్రాప్ వాటర్ కూడా పొలాలు పారడానికి రాలేదు. దీంతో పాలమూరు జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుంచి ముంబైకి పొట్టచేత పట్టుకుని వలసలు పోయారు. దీనిపై జిల్లాకు చెందిన అనేక కవులు పాటలు రాశారు. రెండు ప్రాజెక్టులు పెడితే రెండింటినీ నిర్లక్ష్యం చేశారు. అప్పట్లో చంద్రబాబు ఒక స్లోగన్ ఇచ్చారు.. సమైక్య రాష్ట్రంలోనే సమగ్ర అభివృద్ధి. జూరాల కొంత ముంపు ప్రాంతం కర్ణాటకలో ఉంటది. రూ.13 కోట్లు వాళ్లకు పరిహారం కట్టాల్సి ఉంటుంది. కానీ చంద్రబాబు కట్టడు. దీనిపై మహబూబ్‌నగర్ టౌన్‌లో జరిగిన ప్రథమ మహాసభలో నిలదీశా. అప్పుడు మోకాళ్ల మీద పరిగెత్తి జూరాల ప్రాజెక్టు కట్టాడు. ఆ తర్వాత తెలుగు దేశం ఎమ్మెల్యేనే ఆర్‌డీఎస్ కెనాల్‌ను బాంబులు పెట్టి పేల్చేసిండు.' అని కేసీఆర్ తెలిపారు.

**ప్రతిసారి ఏమారుస్తూనే వచ్చారు**

' తెలంగాణ ఉద్యమం ఎంచుకున్న తర్వాత చేసిన తొలి పాదయాత్ర జోగులాంబ నుంచి గద్వాల చేశా. ఈ అన్యాయం సంగతేంటని, ప్రభుత్వాన్ని ఎండగట్టడానికి ఈ పాదయాత్ర చేశా. 80 వేల ఎకరాలకు పారాల్సిన ఆర్‌డీఎస్ కెనాల్ 10 వేల ఎకరాలకు వచ్చింది.. అయినా అడిగే నాథుడు లేడు. ఆర్‌డీఎస్ హెడ్వర్క్స్ ఉన్న రాయచూర్ నుంచి కాల్వ మొత్తం తిరిగి.. దాన్ని అర్థం చేసుకుని ఈ పాదయాత్ర చేశా. అలా దాన్ని గొడవ చేస్తే.. జూరాల నుంచి ఆర్‌డీఎస్‌కు లింక్ కెనాల్ పెట్టారు. ఇలా ప్రతిసారి ఏమార్చడం, తెలంగాణ ప్రజలను దగా చేయడం తప్ప ఒక్క చుక్క నీరు రాలేదు. సరే అని కొట్లాడుతూ వెళ్లాం.. ప్రజలందరూ కలిసి వచ్చారు.. అదృష్టం బాగుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ' అని కేసీఆర్ తెలిపారు.



**పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ లైన్‌లోకి తెచ్చాం**

పాలమూరు జిల్లా దరిద్రం.. ఆ దరిద్రంలోకి పాలమూరును నెట్టివేయబడ్డ పరిస్థితి.. తెలంగాణ వెనుకబడ్డ ప్రాంతం కాదు.. వెనుకపడేయబడ్డ ప్రాంతమని ఎప్పుడూ చెబుతూ ఉండేవాడిని అని కేసీఆర్ గుర్తుచేశారు. పాలమూరులో ఎండాకాలం వస్తే గంజి కేంద్రాలు పెట్టేవాళ్లు. ఆ పరిస్థితి చూసి ఏడ్చేవాళ్లమని తెలిపారు. ' కృష్ణా నది 300 కి.మీ. పారే మహబూబ్‌నగర్ జిల్లా అంతగా దిగజారిపోయింది. కేటాయింపులు లేవా ఉంటే ఉన్నాయి.. రకరకాల ప్రాజెక్టులు ఉంటాయి.. కానీ రావు.. చూడ్డానికి ముఖ్యమంత్రి దత్తత జిల్లాగా ఉంటది.. కానీ ఏవీ రావు.. రాష్ట్రం వచ్చిన తర్వాత మొత్తం సమీక్ష చేసుకున్నాం.. మనకు రావాల్సిన వాటా ఎంత? దగా ఎక్కడ జరిగింది? ఎలా సరిదిద్దాలని ఆలోచన చేశాం. మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకోవాలని ప్రస్థానం ప్రారంభించాం. యుద్ధప్రాతిపదికన పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ చేశాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తి అన్నింటినీ లైన్‌లోకి తెచ్చాం. నికరంగా ఆరున్నర లక్షల ఎకరాలకు ఆయకట్టు తెచ్చాం. అలాగే అనేక చెక్‌డ్యామ్‌లు కట్టాం. ఆర్‌డీఎస్ కెనాల్ మోసం జరిగింది కాబట్టి తుంగభద్ర మీద పెట్టి తుమ్మిళ్ల లిఫ్ట్ తెచ్చి, పూర్తి చేశాం. ఆయకట్టు పారిపించాం. మిషన్ కాకతీయలో టాప్ ప్రియారిటీ ఇచ్చి మైనర్ ఇరిగేషన్ చెరువుల సామర్థ్యాలను పెంచాం. అలా 1.5 లక్షల ఎకరాలకు దోహదపడింది.' అని కేసీఆర్ తెలిపారు.

' మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలో కురిసే ప్రతి వర్షం చుక్క కృష్ణా నదిలోకే వెళ్తుంది.. ఇవి కృష్ణా బేసిన్‌లో ఉన్నాయి. సమైక్య రాష్ట్రంలో జరిగిన మోసం నుంచి బయటపడాలంటే కొట్లాడి మన వాటా మనం సాధించుకోవాలి.. కృష్ణా జలాల పునఃపంపిణీపై ట్రిబ్యునల్ వేయించాలని స్ట్రాటజీతో వెళ్లాం. ఈ ప్రాజెక్టులను పూర్తిచేస్తూనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టాం.ఈ పథకానికి 173 టీఎంసీలు తీసుకోవాలనేది బీఆర్ఎస్ స్ట్రాటజీ. ఎలా తీసుకోవాలంటే అనేక ఆంక్షలు, ఏపీ నుంచి వచ్చే వ్యతిరేకతను దృష్టిలో పెట్టుకుని నికరంగా లెక్కలు తెప్పించాం. మహబూబ్‌నగర్ జిల్లాలో మైనర్ ఇరిగేషన్‌లో బచావత్ ట్రిబ్యునల్ ఎప్పుడు ఉన్న చెరువులెన్నీ.. ఇప్పుడున్నవెన్నీ అనేది లెక్కలు తీయించి, కేంద్రానికి సమర్పించాం. ఆనాడు పాలమూరు ప్రాజెక్టుకు 90.81 టీఎంసీలు కేటాయించాం.. ఇంకా వాటా వచ్చేది ఉంటే అందులో వచ్చే నీటిని దీనికే అటాచ్ చేస్తామని 173 టీఎంసీలు తీసుకోవాలని అనుకున్నాం. బచావత్ ట్రిబ్యునల్‌లో ఒక నిర్ణయం స్పష్టంగా ఉంది. ఆంధ్రావాళ్లు మొదట్నుంచి గోదావరి నీళ్లను కృష్ణా డెల్టాకు తెచ్చుకుంటామని తెచ్చుకున్నారు. దానిలో భాగంగానే 80 టీఎంసీలు తీసుకున్నరు. 80 టీఎంసీలు తీసుకుంటున్నాం కాబట్టి పైన రాష్ట్రాలకు బచావత్ ట్రిబ్యునల్ ద్వారా ఇస్తామని వాళ్లు డీపీఆర్‌లో స్పష్టంగా చెప్పారు. అది తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఇస్తారు.. అందులో తెలంగాణకు 45, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీలు ఇవ్వాలి. కర్ణాటక, మహారాష్ట్ర వాళ్లు ఆ నీటిని వాడుకుంటున్నారు.. ట్రిబ్యునల్ కేటాయించిన 45 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌లో నష్టపోయిన 45 టీఎంసీలు కలిపి 90.81 టీఎంసీలకు దాన్ని ప్రతిపాదించాం. ప్రాజెక్టుకు 35 వేల కోట్లు మంజూరు చేశాం. అందులో 27 వేల కోట్లు ఖర్చు చేసి 88-90 శాతం పనులు పూర్తి చేశాం. ఆంధ్రాతో పంచాయితీ ఉంటుందని.. వీలైనంత తొందరగా నీటిని తీసుకోవాలని 145 మెగావాట్ల కెపాసిటీ పంప్‌లను పెట్టాం. వాటిని బీహెచ్ఈఎల్ ప్రత్యేకంగా రూపొందించి ఇచ్చింది. తర్వాత అనుమతులపై అనేక అనేక మెలికలు పెట్టారు. భూసమీకరణలో ఇబ్బందులు తెచ్చారు.. అయినా 27వేల ఎకరాలకు సమీకరించాం.' అని కేసీఆర్ వివరించారు.

**తోలు తీస్తాం.. ఇవాల్టి దాక కథ వేరు.. రేపట్నుంచి వేరు.. కాంగ్రెస్ సర్కార్‌కు కేసీఆర్ వార్నింగ్**

పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ అధినేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల నుంచి మౌనంగా ఉన్నానని.. ఇక తప్పనిసరి పరిస్థితి అని బయల్దేరానని తెలిపారు. అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్రాన్ని ఎండగడతానని పేర్కొన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతామని తెలిపారు. వాటికి తానే స్వయంగా హాజరవుతానని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిష్క్రియ ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశమై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చిన పార్టీగా, ప్రధాన ప్రతిపక్షంగా తమపై రెండు బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. మేం అడ్డం పొడువు మాట్లాడి, కారుకూతలు కూసి ఏదో చేస్తామంటే ఇక నడవదని అన్నారు. ఇవాల్టి దాకా వేరు కథ.. రేపట్నుంచి వేరే.. తోలుతీస్తామని హెచ్చరించారు. ప్రజల్లో ఎక్కడికక్కడ నిలబెడతామని అన్నారు. తొందరపడి ఏ పని చేయట్లేదని.. అక్కసుతో మాట్లాడట్లేదని కేసీఆర్ తెలిపారు. అనేక రకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉందని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు రాష్ట్రం మొత్తానికే ముప్పు వచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అటు గోదావరి మీద చంద్రబాబు దోపిడీ చేస్తుంటే దాని మీద చప్పుడు లేదు.. ఇటు కృష్ణాలో పాలమూరు ఎత్తిపోతల మీద ఘోరం జరుగుతుంటే దీనిపైనా చప్పుడు లేదు.. మరి రాష్ట్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉన్నట్లు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో ఏం జరుగుతుందని నిలదీశారు. అందుకే ఈ పిరిస్థితుల్లో నేనే స్వయంగా రంగంలోకి దిగాలని అనుకున్నా అని స్పష్టం చేశారు. ఇవాళ మీటింగ్‌లో డిసైడ్ అయినమని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆయా జిల్లా నాయకులతో సమావేశమై, కచ్చితంగా పెద్ద ఎత్తున గ్రామగ్రామాన సభలు పెడతాం.. కవులు, గాయకులను తట్టి లేపుతామని తెలిపారు.. అక్కడి ప్రజలకు జరిగే అన్యాయాన్ని జలదోపిడీని అరకట్టాలని మీడియాను కూడా విజ్ఞప్తి చేశారు.. ఇన్ని రోజులు ఒకరకంగా పోయాం.. ఇక తప్పేటట్లు లేదు.. తెలంగాణ కోసం ఎవరితోనైనా కొట్లాడతామని స్పష్టం చేశారు. భయపడమని అన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకోవాలని.. మా కండ్ల ముందే ఇంత దుర్మార్గం జరుగుతుంటే కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉండాలని ప్రశ్నించారు.

**నీ ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్**

ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ అధినేత తెలిపారు. తమ చర్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో నమ్మకం కోల్పోవడమే దీనికి కారణమని చెప్పారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ మొత్తం బ్రోకర్ దందానే అని ప్రశ్నించారు. అలాగే తాము ఫార్మా సిటీని ఎందుకు తీసుకురావాల్సి వచ్చిందో వివరించారు. అనుకోకుండా కొన్ని ప్రాంతాలకు, కొన్ని రాష్ట్రాలకు కలిసొస్తాయి. నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో కలరా వ్యాధి వ్యాపించి ప్రజలు ఇబ్బడి ముబ్బడిగా చనిపోయారు. అప్పుడు ఎక్కడికక్కడ లోకలైజ్‌డ్ ప్రొడక్షన్ ఉండాలని ఐడీపీఎల్ అని పెట్టారు. వాటిని కొన్ని కీలక రాష్ట్రాల్లో పెట్టారు. అందులో ఒకటి హైదరాబాద్‌కు వచ్చింది. ఐడీపీఎల్ పుణ్యమా అని కొంతమంది నేర్చుకుని బయటకొచ్చి స్వయంగా కంపెనీలు పెట్టి విస్తరించారు. వాటిలో అంజిరెడ్డి ఒకరు.. ఆయన దగ్గర పనిచేసిన వాళ్లు కూడా బయటకొచ్చి వాళ్లు కూడా కంపెనీలు పెట్టారు. ఇలా హైదరాబాద్ నగరం మెడికల్, ఫార్మా హబ్‌గా మారింది. అలా ఫార్మా ఎకో హైదరాబాద్‌లో బిల్డ్ అవ్వడం వల్ల ఇబ్బడిముబ్బడిగా కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయి. ఇప్పుడు మూడో వంతు ప్రపంచానికి జీనోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సిన్ సరఫరా అవుతుంది.' అని కేసీఆర్ తెలిపారు. నిజాం కాలం నుంచి ఫార్మా కంపెనీలు వస్తూ వస్తూ.. హైదరాబాద్ ఫార్మారంగానికి బెస్ట్ డెస్టినేషన్‌గా మారిందని కేసీఆర్ తెలిపారు. అయితే ఆ కంపెనీల్లోని రసాయన కారకాలు ఇబ్బందిని కలిగిస్తాయి. దీని నుంచి హైదరాబాద్‌ను బయటపడాలి.. అలా అని ఫార్మాను వదులుకోలేం.. అందుకే నాలుగు టీమ్‌లను ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయ మార్గాలను వెతికామని తెలిపారు. ' మందులు తయారుచేసే క్రమంలో కొంత వేస్టేజి ఉంటుంది.. దాన్ని ఎలా మేనేజ్ చేయాలంటే కొంత తెలివి కావాలి. ఒక ఫార్మా కంపెనీ ముందు నుంచి వెళ్తే మన దగ్గర వాసన వస్తది.. అదే వేరే దేశంలో అయితే అలా రాదు.. వాటి గురించి తెలుసుకోవడానికి ప్రపంచ దేశాలు తిప్పించాం. ప్రపంచవ్యాప్తంగా తిప్పి ఒక ఆలోచనకు వచ్చాం. ఈ క్రమంలోనే జడ్ఎల్‌బీ అని వచ్చింది.. అంటే జీరో లిక్విడ్ బేస్. వ్యర్థాలను జీరో లిక్విడ్ చేస్తారు. దాని వల్ల కాలుష్యం రాదు. అంతర్జాతీయంగా అది సక్సెస్ అయ్యింది. అయితే మనం ఆ సిస్టమ్ పెట్టుకోవాలని.. అలాగే ఫార్మా యూనివర్సిటీ పెట్టుకోవాలని అనుకున్నాం. ' అని కేసీఆర్ వివరించారు. ఈ ఆలోచనతో హైదరాబాద్‌లోని ఫార్మా రంగానికి చెందిన వ్యాపారవేత్తలను నేనే స్వయంగా హెలికాప్టర్‌లో తీసుకెళ్లి ముచ్చర్లలోని స్థలాన్ని చూపించానని తెలిపారు. వాళ్లు కూడా ఆ స్థలం సెట్ అవుతుందని చెప్పడంతో ఫార్మా సిటీ నిర్మాణానికి రూపకల్పన చేశామన్నారు. దీనికోసం ఐదారు సంవత్సరాలు కష్టపడి, రైతాంగంతో ఘర్షణ పడకుండా 14 వేల ఎకరాలను సమీకరించామని తెలిపారు. 20 వేల ఎకరాలు లక్ష్యంగా పెట్టుకుంటే తాము అధికారంలో ఉన్న సమయంలో 14 వేల ఎకరాలను సమీకరించగలిగామని పేర్కొన్నారు. జీడిమెట్ల, చర్లపల్లిలోని ఫార్మా కంపెనీలను కూడా సంప్రదిస్తే ప్రత్యామ్నయ స్థలం చూపిస్తే తరలివెళ్లేందుకు సిద్ధమేనని సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. కామన్ అప్లియెటెడ్ ప్లాంట్స్ పెట్టి.. వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లు వదిలేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిఘా ఉండేలా పెట్టుకున్నదే ఫార్మా సిటీ అని చెప్పారు. దానికి ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడా వచ్చిందని అన్నారు. అలా హైదరాబాద్‌లోని ఫార్మా కంపెనీలు మొత్తం ఒకే దగ్గరికి తీసుకెళ్లి ఫార్మా సిటీ కట్టాలని ప్లాన్ చేశామని తెలిపారు. దాని పక్కనే మెడికల్ కాలేజీ కూడా మంజూరు చేశామని చెప్పారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని ఏదైనాచేసి అమ్ముకోవాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

ఇవాళ రాష్ట్రంలో ఏం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కేసీఆర్ ప్రశ్నించారు. నీ ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ ఎవడికి కావాలన్నారు. హైదరాబాద్‌ను నువ్వేమైనా పెంచావా అని నిలదీశారు. 400 ఏండ్ల చరిత్రతో హైదరాబాద్ పెద్ద సిటీ అయ్యిందని తెలిపారు. ఇలా అన్ని రాష్ట్రాలకు పెద్ద సిటీలు తయారవవ్వని తెలిపారు. బెంగాల్‌కు కోల్‌కతా ఉంది.. మహారాష్ట్రకు ముంబై ఉంది.. మనకు హైదరాబాద్ ఉంది.. కర్ణాటకకు బెంగళూరు ఉంది.. తమిళనాడుకు చెన్నై ఉంది.. ఢిల్లీ ఇవి కాకుండా వేరే రాష్ట్రాలకు లేవు అని గుర్తుచేశారు. అంత చరిత్ర ఉన్న హైదరాబాద్ మహానగరాన్ని దృష్టిలో పెట్టుకుని ఫార్మా సిటీ తీసుకొచ్చామని తెలిపారు. ఇవాళ సిటీ మొత్తం గబ్బు లేచిపోవాలి.. నువ్వేమో ఫ్యూచర్ సిటీ.. తొక్కలో సిటీ అని దిక్కుమాలిన పాలసీలు తీసుకొస్తూ.. రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేస్తున్నావని మండిపడ్డారు.

# సంపాదకీయం

## నవ్వుల పాలవుతున్న ఫిరాయింపుల చట్టం

ఒక పార్టీలో గెలవడం, మరో పార్టీలో చేరడం. అక్కడ మంత్రి పదవి రాక పోతేనో, మరో కారణంతోనో మరో పార్టీ లోకి మారడం. పార్టీ అధికారం కోల్పో తుందంటే అధికారం చేపట్టే పార్టీలో చేర డం వంటివి ఈ మధ్య కాలంలో తరచూ వింటున్నాం.. చూస్తున్నాం. వాస్తవానికి ప్రజాస్వామ్యానికి ప్రధాన మూలస్థంభ మైన రాజకీయాలను నెరపే ప్రజా ప్రతిని ధులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలిరాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణంగా మారాయి. ఒక పార్టీలో గెలిచి, మరొక పార్టీలోకి వెళ్లడాన్ని నిరోధించేందుకు చట్టంతెచ్చినా, పెద్దగా ప్రయోజనమైతే కనిపించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేతల గోడదూకుళ్లకు అడ్డకట్ట పడాలంటే -ఫిరాయింపుల నిషేధ చట్టాన్ని పటిష్టం చేయాలి. రాజకీయ నేతలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీ గూటికి చేరడాన్ని సూచించే ఆయా రామ్- గయా రామ్ సంస్కృతి భారతదేశంలో కొత్తేమీ కాదు.చాలా రాష్ట్రాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలు మారిన ఉదంతాలు కోకొల్లలు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులో పొందుపరచిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని 1985లో తీసుకొచ్చారు. 1960ల్లో, 70ల్లో పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు ఇష్టారీతిన పార్టీ ఫిరాయింపులకు పాల్పడేవారు.దాన్ని నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే, చట్టం అమలులోకి వచ్చిన తరవాత కూడా దేశంలో పెద్దసంఖ్యలో ఫిరాయింపులు చోటుచేసుకున్నట్లు రాజ్యాంగం పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ ఆక్షేపించింది. పదో షెడ్యూలు ఎందుకిలా అచేతనంగా మారిపోయిందనేది ప్రశ్నగానే మిగిలిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్. ఇలా అనేక రాష్ట్రాలలో ఫిరాయింపుల పేరిట ప్రజాప్రతినిధులు సులువుగా పార్టీలు మారుతున్నారు. మరి, ప్రజాతీర్పునకు, పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని అనర్హులను చేయాలంటూ 38 ఏళ్ల కిందట తీసుకొచ్చిన ఫిరాయింపులు నిరోధక చట్టం ఏం చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం స్వార్థపూరిత రాజకీయాల చుట్టూనే ప్రజా ప్రతినిధులు తిరుగుతున్నారు. అటు రాజకీయ పార్టీల కు, ఇటు ప్రజా ప్రతినిధులకు నైతిక విలువ లే లేని పరిస్థితి దాపురించింది. పార్టీలు ఫిరాయించడమనేది సర్వసాధారణమై పోయింది. ఫిరాయింపులు పెచ్చరిల్లిపోవ డానికి అన్నీ పార్టీలూ కారణమే. దీనికి అన్నిపార్టీలు బాధ్యత వహించాల్సిన అవ సరముంది. రాజకీయ అవినీతికి, అనిశ్చితి కి, అస్థిరతకు కారణమవుతున్న పార్టీ ఫిరా యింపుల చట్టం గురించి తెలంగాణలో ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది.రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ స్వేచ్ఛతో తమ రాజకీయ పార్టీల సిద్ధాం తాల బలంతో ప్రజల సమస్యలను పరిష్క రిస్తూ వారి తలలో నాలుకగా మారి వారి అభిమానాన్ని చూ రగొనాల్సిన రాజకీయ విధానానికి కాలం చెల్లింది. ప్రస్తుతం కులాల కుంపట్లు రాజే స్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, ఓటర్లను ప్రలోభపెడుతూ నోట్ల కట్టల ద్వారా ధనవంతులే చట్ట సభల్లోకి ప్రవేశించగలుగుతున్నారు.పార్టీలు సైతం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓ ప్రజాప్రతినిధిని గెలిపించుకోవడం కన్నా అందులోని సగం ఖర్చుతో ఫిరాయింపు ద్వారా తమ పార్టీలో కలుపుకోవడం సులభమనే కొత్త సిద్ధాంతం వెలుగు లోకి వచ్చింది. ఫిరాయింపులు జరిగినప్పుడు హార్స్ ట్రేడింగ్ ద్వారా ఎమ్మెల్యేలను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం మా అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై మా ప్రభుత్వంలో చేరుతున్నారని బుకాయిస్తూ ఫిరా యింపులను ప్రోత్సహిస్తున్నాయి.ఇటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం అధికారంలో వున్న వారికే అన్ని అభివృద్ధి పథకాలు, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు అవకాశం ఉంటుందని.. రాజ్యాంగాన్ని విస్మరించి ఫిరాయింపుల ద్వారా అధికారానికి చేరువై స్వామి కార్యంతో పాటు కోట్లకు పడగెత్తాలనే తమ స్వకార్యం కూడా నెరవేరుతోందని భా విస్తున్నారు. ఫలితంగా ప్రతిపక్షమే లేని ప్ర భుత్వాలు కొనసాగుతున్నాయిచర్యల ఫలితంగా చట్టసభల లోపలా, బయటా ప్రజల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాల రూపకల్పనపై అధికార, విపక్షాల మధ్య అర్థవంతమైన చర్చ జరగాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడి ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం ఆచరణలో ని యం తృత్వ పాలనా విధానంగా మారుతోంది. ఈ పరిణామం ప్రజలకూ, దేశానికి మంచిది కాదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది.ఒక పార్టీ దేశాన్ని, లేదా రాష్ట్రాన్ని పాలించడానికి అవసరమైన మెజార్టీని కలిగివు న్నప్పుడు ఏ పార్టీ టికెట్‌తో నైనా చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ పార్టీ ప్రతిధులుగానే కొనసాగేవారు. కానీ కాల గమనంలో సంకీర్ణాల యుగం ప్రారంభమై జాతీయ పార్టీల ప్రాధాన్యత తగ్గి, ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని ఇతర జాతీయ పార్టీతో అలెయెన్స్ భాగస్వాములుగా మారి సదరు జాతీయ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని అందించడానికి ఉపయోగపడడం ప్రారంభమైన తర్వాత పార్టీల ఫిరాయింపులు ఉధృతమైనవనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు.తమను ఎన్నికల్లో గెలిపించిన పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల కృతజ్ఞత లేకుండా అధికారం కోసం కళ్ళు చెదిరే ప్యాకేజీల ఆకర్షణ వలలో పడి యధేచ్ఛగా పార్టీలు ఫిరాయిస్తూ తమని గెలిపించిన తల్లి లాంటి పార్టీని గేలిచేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలనే కూల్చు తూ రాజకీయ అస్థిరతను సృష్టిస్తున్నారనే 1985లో యూపీఏ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని జారీ చేసింది.మళ్లీ 2003లో దానిని సవరించినా చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని పార్టీమారిన ఉదంతాలను చూస్తున్నాం. ఇటీవలే ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన సంఘటనలతో రాజకీయ విలువలు అధఃపాతాళానికి చేరిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి లొసుగులను సరిచేయాలనే వాదన క్రమేణా బలపడుతోంది.రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను నియంత్రించే లక్ష్యంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి, దానిలో 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టా న్ని' వివరించింది. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, బలోపేతం చేయడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఆర్టికల్స్101, 102 190, 191ల్లో పార్టీ ఫిరాయిం పుల నిరోధక చట్టం గురించి పేర్కొన్నారు.కానీ పదో షెడ్యూలు ముసాయిదాలోని లొసుగులే ఫిరాయింపులకు తావిస్తున్నాయి. ముఖ్యంగా మూకుమ్మడి ఫిరాయింపులకు అవి అవకాశమిస్తున్నాయి. ఎవరైనా చట్టసభ సభ్యులు తమ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నా, లేదా పార్లమెంటు లోగాని, రాష్ట్రాల అసెంబ్లీలోగాని సొంత పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు వేసినప్పుడు పదో షెడ్యూలు ప్రకారం అనర్హత వేటు పడుతుంది. స్వతంత్ర ఎంపీలు లేదా ఎమ్మెల్యేలు ఎన్నికైన తరవాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే అనర్హతకు గురవుతారు.కానీ- స్పీకర్, చైర్‌పర్సన్ దగ్గర అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్లు చాలాకాలం పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. ఫిరా యింపుల నిరోధక చట్టంలో రెండు మినహాయింపులున్నాయి. రాజకీయ పార్టీలో చీలిక లకు సంబంధించినది ఒకటైతే, రెండోది పార్టీల విలీనానికి చెందినది. పార్టీలు, చట్టసభ సభ్యుల మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తినప్పుడు ఫిరాయింపుల వంటి మినహాయింపులను ఉపయోగించుకోవచ్చని ఈ చట్టంపై జరిగిన పార్లమెంటరీ చర్చలు స్పష్టంచేస్తున్నాయిఉద్దేశాలు మంచివే అయినా. ఇలాంటి మినహాయింపులను చా లామంది తమకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అలా పదేపదే ఫిరాయింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడానికి ఉపయోగిస్తుండటంతో 2003లో చీలిక మినహాయిం పును తొలగించారు. విలీనానికి సంబంధించిన మినహాయింపు మాత్రం కొనసాగు తోంది. పదో షెడ్యూలు ప్రకారం... ఒకవేళ అభ్యర్థులు ఒకేసారి రెండు షరతులను నెరవేర్చగలిగితే అనర్హత వేటు నుంచి మినహా యింపు పొందవచ్చుఒకటి, చట్ట సభ్యుడి సొంత రాజకీయ పక్షం మరొక పార్టీలో విలీనమైనప్పుడు కాగా, రెండోది, విలీనానికి అంగీకరించిన లెజిస్లేచర్ పార్టీలోని మూ డింట రెండొంతుల మంది సమూహంలో సభ్యుడైనప్పుడు మినహాయింపు లభిస్తుంది.

# సమీకృత పాఠశాలలు.. కావాలి ప్రగతికి ప్రతీకలు



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన. రాష్ట్రంలో దాదాపు ముప్పై సమీకృత పాఠశాలల నిర్మాణానికై మంత్రులు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని కొందుర్గ్ గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సమీకృత పాఠశాలల నిర్మాణం పూర్తి అయితే విద్యారంగంలో తెలంగాణ ఒక గొప్ప మైలు రాయిని దాటినట్టే.. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్‌ను ఇవ్వాలి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే మన దేశం గణనీయమైన ప్రగతి సాధించలేదనే చెప్పాలి. మనకన్నా చిన్న దేశాలైన ఫిన్లాండ్, దక్షిణ కొరియా, జపాన్, డెన్మార్క్ అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయి. అక్కడ అందరికీ సమాన అవకాశాలున్నాయి. మన దేశంలో ప్రభుత్వ పాఠశాలలు ఉనికిలోకి వచ్చాక ప్రభుత్వాలు విద్య అందరికీ అందుబాటులో తేవాలనే సంకల్పంతో గిరిజన, ఎస్సీ, ఎస్టీ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు స్థాపించారు. ఈ విధమైన వర్గీకరణతో పాఠశాలలు నిర్మించడం వల్ల మంచి కన్నా చెడే జరిగింది అని చెప్పవచ్చు. భారత దేశం కేవలం వివిధ రాష్ట్రాలు గానే కాకుండా ప్రజలు కుల, మతాలు ప్రాతిపదికగా విభజించబడింది. ప్రభుత్వాలు కుల మతాలకు అతీతంగా వ్యవహరించాల్సింది పోయి కుల మతాలను ప్రోత్సహిస్తూ పోషిస్తున్నాయి. తద్వారా కుల మత వ్యవస్థ మరింత వేళ్ళూనుకుంటుంది. విద్యార్థి దశలోనే వారి లేత మనస్సులో ఒక విధమైన వివక్ష, వేర్పాటువాదం బీజం వేస్తుంది. బీద, ధనిక అనే భావం ఏర్పడుతుంది. విద్యార్థులను విడదీసి విద్యా బోధన చేయడం ద్వారా వారిలో ఒకరకమైన అనారోగ్య విత్తనాన్ని నాటడం జరిగింది. అలా కాకుండా ధనిక, బీద, కుల వివక్ష లేకుండా అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించి ఉంటే ఈ పాటికి అందరూ సమానమనే భావం పురుడుపోసుకునేది. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయడం ముదావహం. అయితే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు సమాన అవకాశాలు ఉంటాయి అని చెప్పారు. కానీ ఆ పాఠశాలల్లో అందరికీ సమాన హక్కులు అవకాశాలు ఉండాలి. అగ్ర వర్ణ (%ఖీజ%) లేదా ఇతర కులాలకు (%ూజ%)కూడా అంతే అవకాశం కల్పించాలి. విద్యను అభ్యసించడానికి బీదరికం, కులం అడ్డుగోడలు కారాదు. ఇప్పుడున్న %ూజ, ూ, దీజ% ల హాస్టళ్లు, పాఠశాలలు క్రమేపి పేర్లు మార్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌గా మార్చి అందరికీ సమాన స్థాయిలో అవకాశాలు కల్పించాలి. కులం, మతం, బీదరికం, ధనికం అనే వివక్షలేని విద్యను అందించాలి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో మాట్లాడుతూ ఎలాంటి కుల మత భేదాలు, విబేధాలు, తారతమ్యాలు లేని సమ సమాజ నిర్మాణానికి బాటలు వేసే ఆధునిక పాఠశాలలు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అని వర్ణించారు. అదే కనుక నిజం కావాలంటే ఆయా స్కూళ్లను మరిన్ని స్థాపించాలి. ఇప్పుడున్న %ూజ, ూ, దీజ%, మైనారిటీ విద్యా సంస్థలను ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గా మార్చాలి. అడ్మిషన్ ప్రక్రియలో కులం, మతం, ఆదాయం అనే కాలమ్స్ తీసివేయాలి. విద్యకు బడ్జెట్లో పెద్ద పీట వెయ్యాలి. ప్రతి విద్యార్థికి నాణ్యమైన ప్రపంచ స్థాయి విద్యను అందించాలి. ఆధునికమైన, నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలలో అందిస్తే ప్రైవేటు విద్యా సంస్థలకు చరమ గీతం పాడవచ్చు. ప్రతి గ్రామ విద్యార్థికి అదే గ్రామంలో పదవ తరగతి వరకు నాణ్యమైన విద్యను అందించాలి. ప్రతి మండలంలో ఇంటిగ్రేటెడ్ జూనియర్ కళాశాలను స్థాపించాలి. అండర్ గ్రాడ్యుయేట్ విద్య విద్యార్థి అభిరుచి మేరకు నేర్చుకునే సౌలభ్యం కల్పించాలి పట్టణాలలో, నగరాలలో జూనియర్ కళాశాల స్థాయి విద్య వరకు తమకి సమీపంలోనే అందే ఏర్పాటు చెయ్యాలి. చదువులకోసం సుదూర ప్రయాణాలు చేయడం విలువైన సమయం వృథా చేయడమే అవుతుంది. విద్య పై పెట్టుబడి భారంగా కాకుండా బాధ్యతగా భావించి భవ్య భారతాన్ని నిర్మించడానికి సోపానంగా ప్రభుత్వాలు భావించాలి. ఈ డిజిటల్ యుగంలో ఏ ఒక్కరూ విద్యకు దూరం కావద్దు. ప్రపంచంలో 20% జనాభా ఉన్న భారత్ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అయినా విద్యలో సర్వతోముఖాభివృది సాధించకపోవడం ప్రపంచ స్థాయి విద్యాలయాలు లేకపోవడం, ఉన్నత విద్యకోసం జర్మనీ, కెనడా , బ్రిటన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాల బాటపట్టడం ఎంతైనా విచారకరం. కేవలం విద్య అందివ్వడం, ఉపాధి అవకాశాలకోసం ప్రభుత్వాలపై ఆధారపడేట్లు కాకుండా ప్రతి విద్యార్థి స్వయం చోదక శక్తిగా ఎదిగే విధంగా విద్యా విధానాన్ని మార్చాలి. పాఠశాల స్థాయి నుండే పరిశ్రమలకు విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు విద్యార్థి సమగ్ర అభివృద్ధికి దోహదపడాలి. విద్య, ఉపాధికోసం వలసలు పోయే పరిస్థితికి చెక్ పెట్టాలి.. విద్యను అభ్యసించడం అంటే కేవలం అక్షరాస్యులు కావడం కాదు. వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడాలి. శ్రమైక జీవన సౌందర్యానికి విద్యార్థులను తీర్చిదిద్దాలి. చిన్నప్పటి నుండే శ్రమించే తత్వాన్ని పాదుకొల్పాలి. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్స్.. ఇంటిలెక్చువల్ స్కూల్స్ కావాలి. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి భావి భారత యువతకు బంగారు భవిష్యత్ ను ఇవ్వాలి.

# తెలుగుకు 'వేదం' ఎనలేని సేవ

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్రవ్మాయమున క్రొత్త యుగమును సూచిక అయింది.వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయనచూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపినా మార్గములు అనేకాలు.నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం.సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు , నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి...వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్ధవంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతంలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించేవారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్తమాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త వ్యాఖ్య శతాధిక వసంతాల ను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద - సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరుల అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణీయము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనముతానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వతంత్ర స్వతంత్ర', 'మహామహోపాధ్యాయ', 'విద్యాదానవ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.

## భారతీయతకు నిలువుటద్దం చీర కట్టు

అనాదిగా భారత ఉపఖండ సాంస్కృతిక వారసత్వానికి, నేతన్నల హస్తకళా నైపుణ్య వికాసానికి పెట్టింది పేరు మహిళలు ధరించే సప్తవర్ణాల చీర. ఎలాంటి కుట్లు లేకుండా పొడవైన పలు అద్భుత డిజైన్లతో చీరను మహిళలు నడుం చుట్టు ధరించి, కొంగును భుజాన వేసుకొని చక్కటి సింగులతో కాళ్ల వరకు వేలాడే విధంగా బొడ్లో చెక్కుకుని, శరీరానికి హత్తుకునే విధంగా జాకెట్ ధరించి మహిళల అందాలను ద్విగుణీకృతం చేసే చీర మన భారతీయతకు మరుపురాని చిహ్నం. చీర కట్టు, నుదుటిన బొట్టు, కళ్లకు కాటుకతో భారతీయత ఉట్టిపడే సనాతన సాంప్రదాయం మన స్త్రీ సమాజానికే వన్నె తెచ్చి పెడుతున్నది. ఇండస్ వ్యాలీ సంస్కృతిగా క్రీస్తుకు పూర్వం 2,800 - 1,800 కాలంలో ప్రారంభంపైన చీర కట్టు నేటికీ అంతే ఆదరణను కలిగి ఉంటున్నది. నవ్య చీరల రూపం క్రీ పూ 300ల్లో రావటం, క్రీ శ 1200ల్లో చీరలు నేత సంబంధిత పరిశ్రమలు ఏర్పడడం, బ్రిటీష్ పాలన సమయంలో 1600-1940ల్లో చీరలకు ఆధునిక రూపం ఇవ్వడం, 1950ల్లో సినిమాల ద్వారా చీర కట్టు ప్రచారం కావడం, 2015 నుంచి "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" నిర్వహించుకోవడం జరుగుతోంది. మహిళలు చీరలను దాదాపు 80 రకాలుగా ధరించడం గమనిస్తున్నాం. ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్ లాంటి దేశాల్లో చీరలను ధరించడం మన మహిళలకు అలవాటుగా మారింది. చీర కట్టులో మహిళలు అందంగా కనిపించడం, చీరలు స్త్రీ సమాజ చిహ్నాలుగా మారడం గమనిస్తున్న ప్రపంచ మానవాళి ప్రతి ఏట 21 డిసెంబర్‌న "అంతర్జాతీయ చీరల దినోత్సవం (ఇంటర్నేషనల్ సారీ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆధునిక డిజిటల్ యుగంలో చక్కటి అంచుల రంగులు/డిజైన్‌లో తో ఆర్గాంజా చీరలు, బోల్డ్ నియాన్ చీరలు, బెనారస్ చీరలు, బార్డర్‌లెస్ చీరలు, టిష్యూ చీరలు, పస్టెల్ సెక్విన్ చీరలు, 3డి బొమ్మలు కలిగిన చీరలు, టస్సర్ చీరలు, ఇక్కత్ చీరలు, చందేరీ చీరలు, పైథాన్ చీరలు, పటోలా చీరలు, భుజ్ బంధనీ చీరలు, మెటాలిక్ చీరలు, జిమ్మీ ఛూ చీరలు, వెల్వెట్ చీరలు లాంటి డిజైనర్ సారీస్‌ను మహిళలు మక్కువతో ధరించడం చూస్తున్నాం. ఏపీలోని వెంకటగిరి పట్టణం చేనేత వస్త్ర నైపుణ్యాలకు వెంకటగిరి సిల్క్ చీరలు ప్రసిద్ధి చెందినవి. అదే విధంగా తెలుగు రాష్ట్రాల మహిళల మన్ననలు పొందిన చీరల్లో ఉప్పాడ పట్టు, పోచంపల్లి, గద్వాల్, కంచి కలంకారి, ఇక్కత్, ధర్మవం, హాండ్ ప్రింట్, మైసూర్ సిల్క్, చెట్టినాడ్, కసవు, మంగళగిరి, కంచీవరం లాంటి అనేక రకాలు ఉన్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో భాగంగా "ఆర్థికాభివృద్ధి, జీవనోపాధి, సాంస్కృతిక పరిరక్షణ"లో భాగంగా మన వస్త్రాలంకరణల సంరక్షణకు పెద్ద పీట వేయడం జరిగింది. అందమైన, ఆకర్షణీయమైన డిజైన్లతో చీరల ఉత్పత్తులు కొత్త పుంతలు తొక్కడానికి కారణమైన నేతన్నల హస్తకళా నైపుణ్యాలను ప్రశంసిస్తూ, చీర కట్టు ఆచారాన్ని కొనసాగిస్తూ, మహిళలు/బాలికలు మనదైన చీర కట్టుకు పట్టం కట్టి తమ సౌందర్యాలను పలు రెట్లు పెంచుకోవాలని కోరుకుందాం, గౌరవానికి ప్రతీకలుగా చీర కట్టును ప్రోత్సహిద్దాం.

# వివాహానికి చట్టబద్ధమైన వయస్సు పెంపు చట్టం, పరిపక్వత మరియు సామాజిక బాధ్యత

**సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డా. జితేందర్ రావు తనుగుల**

పాపన్న పేట మండలం,రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):

వివాహం అనేది కేవలం వ్యక్తిగత భావోద్వేగ బంధం మాత్రమే కాదుబీ ఇది చట్టపరంగా గుర్తింపు పొందిన సామాజిక వ్యవస్థ, బాధ్యతలతో కూడిన జీవిత ఒప్పందం. భారతదేశంలో బాల్యవివాహాలను అరికట్టేందుకు చట్టాలు అమలులో ఉన్నప్పటికీ, తక్కువ వయస్సులో జరిగే వివాహాల కారణంగా అనేక కుటుంబాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. యువ దంపతుల మధ్య పెరుగుతున్న విభేదాలు, కుటుంబ కలహాలు, విడాకులువివాహ వయస్సుపై చట్టపరమైన పునఃపరిశీలన అత్యవసరమని సూచిస్తున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న బాల్యవివాహాల నిషేధ చట్టం, 2006 ప్రకారం, సెక్షన్ 2 కింద 21 సంవత్సరాలు పూర్తికాని పురుషుడు, సెక్షన్ 2 కింద 18 సంవత్సరాలు పూర్తికాని మహిళను “బాలుడు / బాలిక”గా నిర్వచించారు. ఈ చట్టం బాల్యవివాహాలను నిరోధించడానికి ఉద్దేశించబడినప్పటికీ, పురుషులు మహిళలకు వేర్వేరు వయస్సు పరిమితులు ఉండటం వల్ల సామాజికంగా మరియు చట్టపరంగా అసమానతలు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా, సెక్షన్ 3 ప్రకారం ఇలాంటి వివాహాలు స్వయంచాలకంగా చెల్లవు కాకుండా, బాధితుడి అభ్యర్థన మేరకు మాత్రమే రద్దు చేయగలిగేవిగా ఉండటం వల్ల అనేక న్యాయ, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయి.18 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న అనేక మంది యువత భావోద్వేగాలకు లోనై, సరైన పరిపక్వత లేకుండానే వివాహ నిర్ణయాలు తీసుకుంటున్నారు. కుటుంబ సభ్యులతో చర్చ లేకుండా, భవిష్యత్ బాధ్యతలపై అవగాహన లేకుండా జరిగే అనేక ప్రేమ వివాహాలు చివరకు అపార్థాలు, ఆర్థిక ఒత్తిళ్లు, కుటుంబ ఘర్షణలకు దారితీస్తున్నాయి. దీని ప్రభావం కేవలం దంపతులకే కాకుండా, రెండు కుటుంబాలపై తీవ్రంగా పడుతోంది. ఈ చట్టం బాధ్యతను కూడా స్పష్టంగా నిర్దేశిస్తుంది. సెక్షన్ 9 ప్రకారం బాల్యవివాహం చేసుకున్న వయోజన పురుషుడికి శిక్ష విధించబడుతుంది. సెక్షన్ 10 ప్రకారం అలాంటి వివాహాలను నిర్వహించిన వ్యక్తులు శిక్షార్హులు. అలాగే సెక్షన్ 11 కింద బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన లేదా అనుమతించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, ఇతరులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారు. అయినప్పటికీ, ఈ నిబంధనల అమలు ఆశించిన స్థాయిలో జరగకపోవడం వల్ల చట్ట ఆత్మ పూర్తిగా అమలుకావడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన బాల్యవివాహాల నిషేధ (సవరణ) బిల్లు, 2021 మహిళల వివాహ వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచాలని, పురుషులతో సమానంగా చేయాలని సూచిస్తోంది. భావోద్వేగ స్థిరత్వం, ఆర్థిక స్వావలంబన, బాధ్యతాయుత నిర్ణయ సామర్థ్యం సాధారణంగా 21 ఏళ్ల తర్వాతనే బలపడుతాయన్న వాస్తవాన్ని ఈ ప్రతిపాదన ప్రతిబింబిస్తుంది.పురుషులు మహిళలు ఇద్దరికీ వివాహ వయస్సును 21 సంవత్సరాలుగా సమానంగా నిర్ణయించడం ద్వారా లింగ సమానత్వం బలపడుతుంది, తొందరపాటు వివాహాలు తగ్గుతాయి, బాధ్యతాయుత పౌరులు రూపుదిద్దుకుంటారు. యువత విద్య పూర్తి చేసి, జీవన అనుభవం సంపాదించి, వివాహ జీవితం యొక్క నిజమైన అర్థాన్ని గ్రహించేందుకు ఇది తోడ్పడుతుంది. ఇది వ్యక్తిగత స్వేచ్ఛను హరించే చర్య కాదుబీ దీర్ఘకాలిక కుటుంబ శ్రేయస్సును కాపాడే అవసరమైన సామాజిక సంస్కరణ. వివాహం అనేది ఆవేశపూరిత నిర్ణయం కాకుండా, పరిపక్వతతో కూడిన స్పష్టమైన ఆలోచన ఫలితంగా ఉండాలి. వివాహ వయస్సు పెంపు దిశగా స్పష్టమైన చట్టాలు, కఠిన అమలు, సామాజిక అవగాహన ద్వారా మాత్రమే స్థిరమైన కుటుంబ వ్యవస్థను, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం. ఈ లక్ష్య సాధనలో చట్టసభలు, పౌర సమాజం, మీడియా సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉంది.



# అమ్మ వనంలో భక్త గణం

**వన దుర్గమ్మను దర్శించి తరించిన భక్తజనం**

**తీరొక్క మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**మంజీరా లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు**

**వన దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల క్షేత్రం**

పాపన్నపేట, మండలం, రిపోర్టర్ ఎం రవీందర్ (శుభోదయం న్యూస్):

దేశంలోనే రెండో వన దుర్గ మాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వన దుర్గ మాత క్షేత్రం ఆదివారం భక్తులతో జనసంద్రమైంది. వారాంతపు సెలవు రోజు కావడంతో ఏడుపాయలకు భక్తులు పోటెత్తారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి భక్తులకు వన దుర్గమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు పొరుగు జిల్లాలు, జంట నగరాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మ దర్శనానికి తరలివచ్చారు. చెక్ డ్యామ్, అమ్మవారి ప్రధాన ఆలయం ముందున్న మంజీరా నది పాయలో పుణ్యస్నానాలు ఆచరించి వనదుర్గాదేవి దర్శనానికి బారులు తీరారు. అమ్మ దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. పలువురు భక్తులు అమ్మవారికి డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలు, ఒడిబియ్యం సమర్పించారు. మరికొందరు భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల జయ జయ ద్వానాల మధ్య ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రం హెూరెత్తింది. వన దుర్గమ్మ.. దీవించమ్మ.. అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ అర్చకులు పూజలు చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సిబ్బంది భక్తులకు తగు ఏర్పాటు చేశారు.



# గణితం కేవలం ఒక విషయం కాదు అది మేధస్సును నడిపించే యంత్రం

ఈ రోజు మనము శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ గారి పుట్టిన రోజు జరుపుకుంటున్నాము . శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ (1887 డిసెంబర్ 22 1920 ఏప్రిల్ 26) బ్రిటీష్ పరిపాలనా కాలంలో భారతదేశానికి చెందిన గణిత శాస్త్రవేత్త. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. శుద్ధ గణితంలో ఈయనకు శాస్త్రీయమైన శిక్షణ లేకపోయినా గణిత విశ్లేషణ, సంఖ్యా శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశాడు. అప్పట్లో ఇక పరిష్కారం కావు అనుకున్న సమస్యలకు కూడా ఇతను పరిష్కారం కనుగొన్నాడు.ఈ శుభసందర్భంగా గణితం యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకుందాము. ముఖ్యంగా మనుషుల్లో, గణితం ఆలోచనా శక్తిని పదును పెడుతుంది, సృజనాత్మకతను పెంపొందిస్తుంది. యంత్రాల్లో (ఎఐ లో) అదే గణితం అల్గోరిథములు, మోడళ్ళు, నేర్చుకునే వ్యవస్థలుగా మారి మేధస్సును నిర్మిస్తుంది. కృత్రిమ మేధస్సు స్వయంగా ఆలోచించదు. అది గణిత సూత్రాల ఆధారంగా డేటాను విశ్లేషించి, నేర్చుకుని, నిర్ణయాలు తీసుకుంటుంది. డేటాను జ్ఞానంగా, జ్ఞానాన్ని మేధస్సుగా మార్చే శక్తి గణితానిదే.ఈరోజు మనం జీవిస్తున్నది కృత్రిమ మేధస్సు ఆధారిత యుగం. స్మార్ట్‌ఫోన్ నుంచి అంతరిక్ష పరిశోధన వరకు, ఆరోగ్యరంగం నుంచి విద్య వరకు ం ప్రతి రంగంలోనూ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఈ మేధావి సాంకేతికత వెనుక పనిచేస్తున్న అసలైన శక్తి గణితం.గణితం కేవలం పాఠ్యపుస్తకాల్లో ఉన్న సూత్రాల సమాహారం కాదు. అది ఆలోచనలకు దిశానిర్దేశం చేసే యంత్రం, నిర్ణయాలకు ఆధారం, మేధస్సును పదును పెట్టే శక్తి. ఆలోచనా శక్తికి పునాది గణితం మనిషిని తార్కికంగా ఆలోచించేటట్లు చేస్తుంది. ఒక సమస్యను చూసినప్పుడు “ఎలా పరిష్కరించాలి?” అనే ప్రశ్నకు క్రమబద్ధమైన సమాధానం ఇవ్వడం గణితం నేర్పుతుంది. రోజువారీ జీవితంలో కుటుంబ బడ్జెట్ రూపొందించడం, సమయం పని సమన్వయం చేయడం, లేదా లాభనష్టాల అంచనా వేయడం. విద్యార్థుల మేధస్సు వికాసంలో గణితం విద్యార్థి జీవితంలో గణితం అత్యంత కీలకం. ఒకే సమస్యను వేర్వేరు పద్ధతుల్లో పరిష్కరించడం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. గణితం నేర్చుకున్న విద్యార్థి ఏ రంగంలోనైనా సమస్యలను ధైర్యంగా ఎదుర్కోగలడు.యొక్క హృదయం గణితం ఫేస్ అన్‌లాక్, వాయిస్ అసిస్టెంట్లు, యూట్యూబ్ సిఫార్సులు, గూగుల్ మ్యాప్స్ మార్గదర్శకాలు ం ఇవన్నీ గణిత సూత్రాలపైనే ఆధారపడి పనిచేస్తాయి. లీనియర్ ఆల్జీబ్రా, గణాంక గణితం, ప్రాబబిలిటీ, కాల్క్యులస్ లేకుండా ఎ ఐ ఊహించలేం. యంత్రాలకు “మేధస్సు” ఇచ్చేది గణితమే.

**ముగింపు**

గణితం కేవలం ఒక విషయం కాదు అది మేధస్సును నడిపించే యంత్రం.

డేటాను జ్ఞానంగా, జ్ఞానాన్ని మేధస్సుగా మార్చే శక్తి గణితానిదే.

ఏఐ యుగంలో గణితాన్ని బలంగా నేర్చుకోవడం అంటే భవిష్యత్తును బలంగా నిర్మించుకోవడమే.



(వ్యాస కర్తలు : డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ మరియు షేక్ అల్తాఫ్ హుస్సేన్ బాషా , హైదరాబాద్)

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీకి ఎంపికైన సన్ రైజ్ పాఠశాల విద్యార్థి

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో సన్ రైజ్ పాఠశాల కి చెందిన 7వ తరగతి విద్యార్థి ఏం భవాని కామారెడ్డి జిల్లా ఈ.ఎస్.ఆర్ గార్డెన్ లో విశ్వం ఎడ్యుకేట్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మ్యాథ్స్ జోనల్ సాయి పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి అబాకస్ పోటీకి ఎంపికైనట్టు సన్ రైజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో భగవద్గీత పంపిణీ

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):




కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పాకాల సతీష్ కు భగవద్గీత పంపిణీ చేసినట్టు లయన్స్ అధ్యక్షులు సీతాలే రమేష్ పేర్కొన్నారు.

## సర్విస్ రోడ్డుపై పొంచి ఉన్న ప్రమాదం

ఘట్కేసర్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్ ):



పోచారం సర్కిల్ పరిధిలోని అన్నోజిగూడ సర్వీస్ రోడ్డుపై ఎస్ ఎల్ ఎన్, ఎల్ ఐ జి కాలనీకి వెళ్లే రహదారి వద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఘట్కేసర్ బ్రిడ్జ్ నిర్మాణ క్రమంలో ఈ సర్విస్ రోడ్డు నిత్యం సిటి బస్సులు, లారిలు, ఆటోలతో రద్దీగా మారింది. దీనితో రహదారిపై వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ఈ గుంత కనిపించక పోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి క్షతగాత్రులవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సర్విస్ రోడ్డుపై గుంతలను పూడ్చి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## తొనిగండ్ల గ్రామంలో అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామానికి చెందిన పిట్ల నారాయణ (66) అనే ఉద్యోగి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ప్రభుత్వ కార్యాలయాల్లో అటెండర్ గా ఉండగా ప్రభుత్వం ఉపాధి కల్పిస్తూ కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకోవడం జరిగింది.అందులో భాగంగా నారాయణను ప్రభుత్వం రామాయంపేట మండలంలో రెవెన్యూ శాఖలో వీఆర్ఏ గా నియమించడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు.ఆయనకు ప్రభుత్వపరంగా రావలసిన అన్ని రకాల అలవెన్స్ లు ఇవ్వడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.మృతునికి భార్య కమల,కుమారుడు నర్సింలు,కూతురు,కోడళ్ళు, మనుమలు,మనవరాలు ఉన్నారు.

# ముదిరాజు ముద్దుబిడ్డలైనటువంటి, సర్పంచులు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మానం కార్యక్రమం





శంకర్పల్లి, ప్రతినిధి ప్రవీణ్ (శుభోదయం న్యూస్):

శంకర్పల్లి మండలం, ముదిరాజ్ సంక్షేమ సంఘం భవనంలో, శంకర్పల్లి మండలంలో గెలిచిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముదిరాజు ముద్దుబిడ్డలైనటువంటి, సర్పంచులు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మానం కార్యక్రమం. నేడు శంకర్పల్లి మండలం, ముదిరాజ్ సంక్షేమ సంఘం భవనంలో, శంకర్పల్లి మండలం లో గెలిచిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముదిరాజు ముద్దుబిడ్డలైనటు వంటి, సర్పంచులు, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేయడం అయినది. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి గ్రామ అధ్యక్షులు మరియు ముదిరాజ్ బంధువులందరూ హాజరు కావడం జరిగినది. శంకర్పల్లి మండలంలో ఏకైక ముదిరాజ్ సర్పంచ్ గా మన్నె పద్మ పాండు ముదిరాజ్ గారు ఉప సర్పంచులుగా మోకిల గ్రామం నుండి కావలి మాధవి సురేందర్ ముదిరాజ్ గారు, మహారాజ్పేట్ నుండి బద్రి లక్ష్మీ శ్రీనివాస్ ముదిరాజ్ గారు ఎన్నుకోవడం జరిగినది, మరియు గోరింకల లలిత నారాయణ ముదిరాజ్ గారు ఎరువగూడ గ్రామం, హవిష శ్రీనివాస్ ముదిరాజ్ గారు మాసానిగూడ, సార నరసింహులు ముదిరాజ్ గారు గాజులగూడ గ్రామం, తలారి లతా లక్ష్మణ్ ముదిరాజ్ గారు మోకిల గ్రామం, నట్టల అనిత రమేష్ ముదిరాజు గారు పొద్దుటూరు గ్రామం, కావాలి రాజేందర్ ముదిరాజ్(ఏకగ్రీవం) గారు పిల్లిగుండ్ల గ్రామం, మన్నే శ్రీనివాస్ ముదిరాజ్ గారు కొండకల్ గ్రామం, సందపేట హరి ముదిరాజ్ గారు మహారాజ్పేట్ గ్రామం నుండి వార్డు సభ్యులుగా ఎన్నుకోబడినారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన డా.మోహన్ నాయక్

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన బండారి రాములు ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన మాజీ సర్పంచ్ సిద్దిరాములు నూతన సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి మరియు ఎల్లం ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు తెలియజేయగా అయన వెంటనే స్పందించి ఆ బాధిత కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి అయన గ్రామ పెద్దలతో కలిసి రాములు అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం గ్రామం లో ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు

జోగులాంబ గద్వాల్(శుభోదయం న్యూస్):



కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామం లో ఆదివారం కొండాపురం జగనన్న యూత్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా యువత అందరూ కలిసి కేక్ కట్ చేసి జగనన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : చిరునవ్వే ఆయుధంగా, పోరాడే గుణమే బలంగా, మహానేత వైఎస్ఆర్ ఆశయాలే వారసత్వంగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే వైఎస్ జగన్ అభిమతమన్నారు. ఏపీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలును అమలు చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎలీషా ఏసు అశోక్ వెంకటేష్ జర్నలిస్టు రమేష్ అరవింద్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

## అత్యంత అరుదైన మైలురాయిని తాకిన మిచెల్ స్టార్క్

ఆసీస్ వెటరన్ స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత అరుదైన మైలురాయిని తాకాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 750 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. క్రికెట్ చరిత్రలో స్టార్క్‌కు ముందు కేవలం 12 మంది మాత్రమే ఈ ఘనత సాధించారు. ఆసీస్ తరఫున కేవలం ఇద్దరే 750 వికెట్ల మార్కును తాకారు. ఇంగ్లండ్‌తో ఇవాళ ముగిసిన మూడో యాషెస్ టెస్ట్‌లో స్టార్క్ ఈ ఘనత సాధించాడు. అడిలైడ్ వేదికగా ఇవాళ ముగిసిన యాషెస్ మూడో టెస్ట్‌లో స్టార్క్ 4 వికెట్లతో రాణించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్‌తోనూ (54) సత్తా చాటాడు. ఈ సిరీస్ తొలి రెండు టెస్ట్‌ల్లోనూ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో 10 వికెట్ల ప్రదర్శన (7,3) నమోదు చేసిన అతను.. బ్రిస్బేన్ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో 8 వికెట్లతో (6,2) సత్తా చాటాడు.రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో స్టార్క్ బ్యాటింగ్‌లోనూ (77 పరుగులు) రాణించాడు.టెస్ట్‌ల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన స్టార్క్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు జరిగిన 3 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా కొనసాగుతున్నాడు.

# జిల్లాలో పొగమంచు నేపథ్యంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి

**వాహనాలను నెమ్మదిగా నడిపి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరాలి**

**జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు**

మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):



జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు వాతావరణంలో దట్టమైన పొగమంచు ఏర్పడుతున్న నేపథ్యంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.పొగమంచు తీవ్రత పెరగడం వల్ల రాత్రి మరియు తెల్లవారుజామున రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు స్పష్టంగా కనిపించక రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. అందువల్ల అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలు చేయకుండా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అత్యవసరంగా ప్రయాణించాల్సి వచ్చినప్పుడు వాహనాలను నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలని సూచించారు. తక్కువ వీక్షణ సామర్థ్యం కారణంగా మలుపులు, ఇతర వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలు జరగవచ్చని పేర్కొన్నారు. ఈ సమయంలో హెడ్‌లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వినియోగించాలని సూచించారు.ప్రయాణానికి ముందు వాహనాల స్థితిని తప్పనిసరిగా పరిశీలించుకోవాలని, ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మిక ఓవర్‌టేక్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ గారు తెలిపారు. పోలీసుల సూచనలు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రతి వాహన దారుడు తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని జిల్లా ఎస్పీ గారు వెల్లడించారు.

# నూతన గ్రామ సర్పంచులకు శుభాకాంక్షలు వేదాంత్ మౌర్య

ప్రతి గ్రామంలో అభివృద్ధి జరగాలి ఆ అ గ్రామాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

నూతనంగా గ్రామ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన వారికి ప్రత్యేక అభినందనలు

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వాళ్లకు గ్రామాన్ని తీర్చి దిద్దవలసిన బాధ్యత ఉంటుంది.

ఓడినా వాళ్ళు మరో అవకాశం కోసం వేచివుండి గ్రామ అభివృద్ధికి తోడ్పడండి.

సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):



ఐదు సంవత్సరాల సర్పంచ్ పదవి కాలంలో గ్రామ అభివృద్ధి జరిగే విధంగా మీ మీ గ్రామాలలో ఎలాంటి కొట్లాటలు,కక్ష పూరిత రాజకీయాలు లేకుండా అందరినీ కలుపుకొని పోతు పార్టీలకు,కులాలకు, మతాలకు, అతీతంగా హుందాగా వ్యవహరిస్తూ మీ గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. కావున మీ సర్పంచ్ పదవి కాలంలో మంచి పనులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటూ, రాజకీయంగా భవిష్యత్తులో మంచి నాయకుడిగా బాటలు వేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.మీరు వేసే ప్రతి అడుగు గ్రామ పంచాయతీ అభివృద్ధికోసం ముందుకు సాగాలని కోరుకుంటు రేపు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నూతన సర్పంచ్ వార్డు సభ్యులకు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరుపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తు, మూఢనమ్మకాలు పెరగకుండా శాస్త్రీయ దృక్పథంతో ప్రజలు నివసించే విధంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బాధ్యత తీసుకోవాలని ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ వినయంగా కోరుతుంది.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

తెలంగాణ స్టేట్, బ్యూరో రామారావు (శుభోదయం న్యూస్):



గ్రేటర్ వరంగల్ 17 డివిజన్ కిలా వరంగల్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన పోలోజు రాజేష్ అకాల మరణం తెలియజేయుటకు చింతిస్తున్నాము వారి కులవృత్తి వడ్రంగి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న తరుణంలో కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరి తరం కాలేదు కానీ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా జడ్పీ ఎస్ ఎస్ స్తంభంపెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన క్లాస్మేట్స్ 2004- 2005బ్యాచ్ కి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమ వంతు ఆర్థిక సహాయంగా 36000/రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రిపోర్టర్ కొమ్ము శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్).



భద్రాచలం డివిజన్ ప్రైవేటు పాఠశాలల నూతన కమిటీ ఎన్నిక ఈరోజు ఆదివారం స్థానిక రెడ్డి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు బండి లక్ష్మణ్. అధ్యక్షతన ఎన్నికల నిర్వహణ కమిటీ అబ్రహం. ముని కేశవులు సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అందరూ అధ్యక్షులు గా. అనుమాండ్ల శ్రీధర్ రెడ్డి (జ్యోతికాన్వెంట్ హై స్కూల్ భద్రాచలం) ఎస్ వి కిషోర్ (దివ్య హైస్కూల్ .భద్రాచలం) ట్రెజరర్ గా సాని కొమ్ము చైతన్య.(ప్రగతి విద్యానికేతన్ సారపాక) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మాగంటి ప్రసాద్ బాబు., లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ భద్రాచలం. ముఖ్య సలహాదారులుగా పులివెల రవికుమార్. శ్రీ కోమల హైస్కూల్ భద్రాచలం. ఉపాధ్యక్షులుగా. బి. నాగేశ్వరరావు బ్రిలియంట్ స్కూల్ సారపాక.,(ఎం. శశిధర్ రెడ్డి.,( ఎంఆర్ ఎస్ ఆర్) పబ్లిక్ స్కూల్ సారపాక (ఆర్. శంకర్ (శాంతినికేతన్. చర్ల. జాయింట్ సెక్రెటరీగా. ఆశిక్ లైక్ పాషా (న్యూ సెంచరీ హై స్కూల్ బూర్గంపాడు. జయ మణికంఠ. గౌతమ్ మోడల్ స్కూల్. భద్రాచలం. కార్యవర్గ సభ్యులుగా. పి సురేష్. సమతా స్కూల్ భద్రాచలం. లిఖిత సరస్వతి విద్యాలయం. తెగడ. లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గోడపర్తి రాంబాబు. కోటిరెడ్డి. శ్రీనివాస్. గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో సప్తశక్తి సంఘం అవగాహన కార్యక్రమం

రామాయంపేట(శుభోదయం న్యూస్):



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్‌లో సప్తశక్తి సంఘం ఆధ్వర్యంలో మహిళా సాధికారతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యవక్తలుగా శక్తి వాహిని వ్యవస్థాపకులు,హైకోర్టు న్యాయవాది మౌనిక సుంకర,రాష్ట్రీయ సేవా సమితి బొంతపల్లి కల్పన (కామారెడ్డి జిల్లా బౌద్ధిక్ ప్రముఖ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులకు మహిళా సాధికారత నైతిక విలువలు, సామాజిక బాధ్యతలపై వివరంగా అవగాహన కల్పించారు. మహిళల ప్రశస్త్యం, వైద్య రంగం, వ్యాపారం ధార్మిక అంశాలపై కూడా వక్తలు చర్చించారు.ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఆకుల సుజాత మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని రంగాల్లో ముందుంచి వచ్చి పోటీ పడాలని,సాధికారత కోసం ధైర్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం అతిథులకు శిశు మందిర్ అధ్యాపకుల బృందం ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,సప్తశక్తి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గం నగేష్ సామాజిక సేవ జర్నలిస్టులకు స్ఫూర్తి దుర్గం నగేష్ దంపతులకు ఆత్మీయ సన్మానం

**తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్**

రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



ఒక జర్నలిస్టుగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల తో అంతర్జాతీయ గుర్తింపు పొందిన డా. దుర్గం నగేష్ నేటి జర్నలిస్టులకు ఆదర్శమని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ అన్నారు. సామాజిక స్పృహ కలిగిన వారంతా ఆయన సేవలను గుర్తించి ప్రోత్సహించా లన్నారు.అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్ గౌరవ డాక్టరేట్‌ను ఇటీవల డా. దుర్గం నగేష్ అందుకున్న నేపథ్యంలో, ఆదివారం ఎన్టీపీసీలోని ఆయన నివాసంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యం లో డా. దుర్గం నగేష్, ఆయన సతీమణి దుర్గం ప్రమీలలకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భం గా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బందెల రాజశేఖర్ మాట్లాడుతూ డా. దుర్గం నగేష్ ఒక దినపత్రికలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యలపై వార్త కథనాలు రాసి పరిష్కారానికి కృషి చేశారన్నారు.అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ, సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి రంగాల్లో పేదలకు సేవలందిస్తూ సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు.డా.దుర్గం నగేష్ సతీమణి దుర్గం ప్రమీల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ భర్తకు అండగా నిలిచి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఇటువంటి దంపతులను జర్నలిస్టులు స్ఫూర్తిగా తీసుకొని, సమాజం లో ప్రజలను చైతన్య వంతం చేసే కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు బందెల శ్రీనివాస్, రైతు సంఘం నాయకులు ముడి మడుగుల మల్లన్న, సమతా సైనిక్ దళ్ నాయకులు శివకుమార్, లవన్ కుమార్, వెంకట నరసయ్య,నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు







**గోదావరిఖని టౌన్, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):**

స్థానిక ఎన్టిపిసి విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నేడు రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది ఒకీనావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు కె.మొండయ్య నిర్వహణ లో ఈరోజు ఎన్టిపిసి లోని ఎస్ ఎస్ గార్డెన్స్ లో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు ఏ స్. కుమార్ హాజరయ్యారు పిల్లల్లో చదివే కాకుండా కరాటే విద్యను కూడా నేర్పిస్తూ వారిని కరాటేలో నైపుణ్యాలు గా తీసుకురావడానికి వివిధ పాఠశాల మేనేజ్మెంట్ లు మరియు తల్లిదండ్రులు కూడా కృషి చేయడం చాలా ఆనంద దాయకమని ఎస్.కుమార్ మాట్లాడుతూ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కార్య నిర్వాహకులు కె. మొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్నటువంటి ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి చెందిన అందరూ కరాటే మాస్టర్ లు మరియు వారి విద్యార్థులతో ఈరోజు రాష్ట్రస్థాయి పోటీలకు వచ్చారు. ఇందులో దాదాపుగా 600 మంది విద్యార్థులు 40 మంది కరాటే మాస్టర్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విశ్వభారతి విద్యా సంస్థల సౌజన్యంతో నిర్వహించ బడిందని కె .మొండయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కార్య నిర్వాహకులు కె. ముండయ్య గురువు శ్రీనివాసన్ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యంగా కరాటే మాస్టర్ వసంత్ కుమార్ సంపత్ కుమార్, ప్రధాన పాత్ర పోషించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జిలు జగన్, శ్రీనివాస్, మధుకర్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ బందరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ పాఠశాల లెవల్లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని అదేవిధంగా జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల కు ఎంతోమంది విద్యార్థులను పంపించామని కానీ మా ఆధ్వర్యంలో ఒక రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, సర్టిఫికెట్లు మా చేతుల ద్వారా, మా ఆధ్వర్యంలో అందజేయడం చాలా సంతోషంగా ఉందని వ్యక్తపరచారు.

# బీజేపీలో రచ్చకెక్కిన వర్గపోరు..

## పంచాయతీ ఎన్నికల ఫలితాలతో బహిర్గతం

**ఆధిపత్య పోరుతో సర్పంచ్ అభ్యర్థులు బలి**

**సోషల్ మీడియా వేదికగా ఓ అభ్యర్థి భర్త ఆవేదన**

**మండలాధ్యక్షుడి రాజీనామాతో ఆరోపణలకు బలం**

**మా పార్టీ నేతలే మమ్మల్ని ఓడించడానికి కుట్రలు చేశారన్న మరో అభ్యర్థి**

**విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు**

**కమలం పార్టీలో దుమారం**




బీజేపీలో వర్గపోరు తారస్థాయికి చేరుతున్నది. ఆధిపత్య పోరుతో తాము ఓటమి పాలయ్యానని ఆ పార్టీ బలపరిచిన తుమ్మనపల్లి సర్పంచ్ అభ్యర్థి బేతి సులోచన భర్త తిరుపతిరెడ్డి సోషల్ మీడియా వేదిక ఆవేదన వ్యక్తం చేయడం తీవ్ర దుమారం రేపుతున్నది. కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజూరాబాద్ మండలాధ్యక్షుడు రాముల కుమార్ తన దగ్గరికి వచ్చి ఈటల రాజేందర్ మద్దతు తీసుకుంటే మంచిగుండదని.. ఏమైనా అవసరముంటే పార్టీ పరంగా తాము చూసుకుంటామని హామీ ఇచ్చారని, తీరా సమయానికి ఎలాంటి సహాయం అందించకపోవడంతో ఓటమి పాలయ్యామని తిరుపతిరెడ్డి ఆవేదన వెల్లగక్కడం చర్చనీయాంశమైంది. మరోవైపు తనను ఓడించేందుకు ఓ ముఖ్య నేత కుట్రలు పన్నారని జమ్మికుంట వేదికగా కమలాపూర్ సర్పంచ్ అభ్యర్థి పబ్బు సతీశ్ సంచలన వ్యాఖ్యలు చేయడం వర్గపోరుకు అద్దం పట్టింది. బండి సంజయ్, ఈటల ఆధిపత్య పోరులో చాలా మంది సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఇలానే ఓటమి చెందారనే చర్చ ఆ పార్టీలో జోరుగా జరుగుతున్నది.

హుజూరాబాద్

బీజేపీలో ఈటల రాజేందర్, బండి సంజయ్ వర్గపోరు తారస్థాయికి చేరుకున్నదా..? అంటే అవుననే తెలుస్తున్నది. సర్పంచు ఎన్నికలతో అది తేటతెల్లమైనట్టు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు, పలు పరిణామాలే అందుకు నిదర్శంగా నిలుస్తున్నవి. వాటిని పక్కన పెడితే ఇటీవల బండి సంజయ్ హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల సమాశం నిర్వహించగా.. దీనికి రాష్ట్ర నలుమూలల నుంచి ముఖ్య నాయకులు హాజరయ్యారు. కానీ, ఈటల మాత్రం రాలేదు. దీంతో బీజేపీలో వర్గపోరు నడుస్తున్నదని సమావేశానికి వచ్చిన కార్యకర్తలు గుసగుసలాడారు. ఆ తర్వాత ఈటల రాజేందర్ కమలాపూర్‌లో తన అనుచరులతో సమావేశమై ఘాటు వ్యాఖ్యలు చేసి.. ఎన్నికల్లో సత్తా ఏంటో నిరూపించుకోవాలని చెప్పకనే చెప్పిన తీరు అప్పట్లో సంచనలంగా మారింది. సర్పంచ్ ఎన్నికల్లో వర్గపోరుతో పలువురు అభ్యర్థులు చాలా మనోవేదన చెందారని, ఒక వర్గం మద్దతు ఇస్తే, మరో వర్గం మద్దతు ఇవ్వలేదని కరడుగట్టిన ఓ బీజేపీ నాయకుడు ఆరోపించాడు. పంచాయతీ ఎన్నికల్లో చాలా గ్రామాల్లో ఇరు వర్గాల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలు రెండుగా చీలి పోయి ప్రచారం చేశారు. ఈటల సొంత మండలమైన కమలాపూర్‌లోని పలు గ్రామాల్లో ఈటల, బండి వర్గం అంటూ పోటీలో ఉండగా.. సోషల్ మీడియాలోనూ ఈటల, బండి వర్గం అంటూ పెట్టిన పోస్టులు వైరల్ అయ్యాయి. మూడో విడుతలో జరిగిన ఎన్నికల్లో శాలపల్లి-ఇందిరానగర్‌లో బీజేపీ బలపరిచిన సర్పంచు అభ్యర్థి పోటీలో ఉండగానే స్వతంత్ర అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌కు ఈటల రాజేందర్ బహిరంగంగానే మద్దతు పలికారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఈటల, బండి ఆధిపత్యపోరులో ఎన్నికల్లో గెలిచే స్థానాలు కూడా ఓటమి చెందినట్టు ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకొంటున్నారు. నియోజకవర్గంలో బీజేపీ 20 స్థానాల్లో గెలుపొందగా, అందులో రాజేందర్, సంజయ్ వర్గం అంటూ గెలిచిన చోట కార్యకర్తలు చెప్పుకొంటుండం విశేషం.

**పార్టీ అధ్యక్షుడి రాజీనామాతో కలకలం**

బండి, ఈటల వర్గపోరు తీవ్ర స్థాయికి చేరుకున్న తరుణంలో పార్టీ హుజూరాబాద్ మండలాధ్యక్షుడు రాముల కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి, రాజీనామా పత్రం జిల్లా అధ్యక్షుడికి పంపించాడు. అందుకు సంబంధించిన వీడియో ఆయన సోషల్ మీడియాలో విడుదల చేయడం ప్రస్తుతం పార్టీలో చర్చనీయాంశమైంది. తనను కుమార్ మోసం చేశాడని తుమ్మనపల్లి సర్పంచ్ అభ్యర్థి భర్త బేతి తిరుపతిరెడ్డి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్న కొన్ని గంటలకు పార్టీ మండలాధ్యక్షుడు రాజీనామా చేసిన తీరు పార్టీలో కలకలం రేపుతున్నది. అయితే రాజీనామాకు వ్యక్తిగత కారణాలే అని పేర్కొన్నప్పటికీ లోతుగా చూస్తే పార్టీలో మరో ప్రచారం జరుగుతున్నది. బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు కొంత ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన పెద్ద నాయకులు చివరకు చేతులెత్తేయడంతో పోటీలో ఉన్న అభ్యర్థులకు తాను సమాధానం చెప్పలేక ఇబ్బంది పడ్డాడని, అందుకే కుమార్ రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

**మా పార్టీ నేతలే ఓడించడానికి కుట్రలు**

మా పార్టీ ముఖ్య నేతనే తనను ఓడించడానికి కుట్రలు పన్నారని, సమయం వచ్చినపుడు సాక్ష్యాధారాలతో బయటపెడతానని బీజేపీ బలపరిచిన కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీశ్ పేర్కొన్నాడు. జమ్మికుంటలో గురువారం బీజేపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈటల రాజేందర్ సొంత గ్రామం కమలాపూర్‌లో తనను అభ్యర్థిగా నిలబెట్టారని చెప్పాడు. అయితే తనను ఓడగొట్టేందుకు ఓ కీలకనేత ఇతర పార్టీ అభ్యర్థితో కుమ్మక్కయ్యారని, తాను ఓడిపోతే ఈటల సొంత గ్రామంలో పట్టులేదని పార్టీలో చెప్పేందుకు ఆ ముఖ్యనేత కుయుక్తులు పన్నారని ఆరోపించాడు. ముఖ్యనేత, అతని అనుచరులు ప్రతిపక్ష పార్టీ నాయకులతో చేతులు కలుపడంతో కమలాపూర్ మండలంలో ఆరుగురు అభ్యర్థులు పదిలోపు ఓట్లతో ఓడిపోయారని చెప్పాడు. ఏడుగురు అభ్యర్థులు గెలిస్తే, ఇద్దరు మాత్రమే గెలిచారని ప్రచారం చేస్తున్నారని, ఇదంతా చూస్తుంటే మమ్మల్ని ఓడించి రాజేందర్ ఉనికి లేదని కొందరు నాయకులు కుట్రలు పన్నుతున్నారని చెప్పాడు. అయితే ఎక్కడా బండి సంజయ్ పేరు ఎత్తకపోగా, నియోజకవర్గంలో గెలిచిన బీజేపీ బలపరిచిన అభ్యర్థులు కేవలం ఈటల చరిష్మాతోనే గెలిచారనడం చూస్తే బీజేపీలో వర్గపోరు ఉందని స్పష్టమవుతున్నది. ఏదేమైనా బేతి తిరుప తిరెడ్డి చేసిన వ్యాఖ్యలు, పార్టీ మండలాధ్యక్షుడు కుమార్ రాజీ నామా అంశం, జమ్మికుంటలో బీజేపీ నాయకుల ప్రెస్‌మీట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

## 'ప్రమాణమే' ప్రామాణికం

**అశ్వారావుపేట :** గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం లెక్కింపును ప్రమాణ స్వీకారం రోజు నుంచే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. ఆరోజు నుంచే సాంకేతికంగా పాలకవర్గాలు అధికారం పొందుతాయని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం స్పష్టం చేస్తోంది. కౌంటింగ్ రోజు ఎన్నికల అధికారి ఇచ్చిన ధ్రువీకరణ కేవలం గెలుపును మాత్రమే సూచిస్తుంది తప్ప వెంటనే అధికారం రాదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికలు మూడు విడతల్లో పూర్తయ్యాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈ నెల 22న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ బుధవారంతో పూర్తయింది. ఇక గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఇందుకోసం పంచాయతీ రాజ్ కమిషనర్ ఈ నెల 22న కొత్త పాలకవర్గాల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ వారికి సాంకేతికంగా అధికారం రాదు. ప్రమాణ స్వీకారాన్నే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. అప్పటి నుంచే వారి పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. గెలుపొందిన రోజు ఎన్నికల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ కేవలం విజేతగా గుర్తింపును మాత్రమే సూచిస్తుంది. ఓట్ల లెక్కింపు రోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ పత్రాలు ఆయా అభ్యర్థులు గెలిచినట్లు గుర్తింపును సూచిస్తాయి. వీటితో సాంకేతికంగా అధికారం వారికి రాదు. అధికార బదిలీ కోసం తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలో కొన్ని నిబంధనలను రూపొందించింది. ప్రమాణ స్వీకారానికి ముందు గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎజెండాతో కూడిన రిజిస్టర్‌ను అధికారులు గెలుపొందిన వారి ఇంటికి పంపించి సంతకాలు తీసుకుంటారు. పంచాయతీ కార్యాలయంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం తర్వాత తొలి సమావేశం ఏర్పాటుపైనా ఎజెండా రిజిస్టర్‌లో పేర్కొంటారు. ప్రమాణ స్వీకారం రోజున ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రమాణ పత్రాన్ని గెలిచిన వారితో ప్రత్యేక అధికారి చేత చదివించి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం సమావేశ హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయించడం ద్వారా సాంకేతికంగా కొత్త పాలకవర్గాలకు అధికారం వస్తుంది. ఈ తర్వాత పాలకమండలి తొలి సమావేశంలో మినిట్స్ తీర్మానం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అందించేందుకు అధికారులు స్పెసిమెన్ (సంతకాలు) తీసుకొని ఎంపీడీవోకు, బ్యాంకుకు, ఎస్టీవోలకు అందించడంతో ఆర్థిక లావాదేవీలపై అజమాయిషీ పొందుతారు.

**ప్రమాణం చేసిన రోజునుంచే లెక్క..**

గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతే అధికారికంగా పదవుల్లో ఉంటారు. ఆ రోజు నుంచే కొలువుదీరిన పాలకవర్గాల పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పాలక వర్గాలకు అధికారాలు బదిలీ అవుతాయి. ప్రమాణ స్వీకారోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

## శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా పుష్కర బ్రహ్మోత్సవాలు

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో నేటి నుండి మూడు రోజుల పాటు నిర్వహించే ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ నిర్వాకులు పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు ఉత్సవాల్లో భాగంగా ప్రభాత పూజ నవగ్రహ హోమం సుదర్శన హోమం సామూహిక కుంకుమార్చన మూలమంత్ర హోమం నవ కలశాభిషేకం అయ్యప్ప పడి మంగళ హారతి అన్నప్రసాదంతో పాటు ధ్వజ ప్రతిష్ట ధ్వజారోహణం ఉత్తర పూజ, పుష్పాభిషేకం హరివరాసనం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పల్లె జితేందర్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ నేటి నుండి మూడు రోజుల పాటు పుష్కర బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా సుదర్శన హోమం మృత్యుంజయ హోమం సింగారి మేళంతో స్వామివారి ఊరేగింపు,సహస్ర కళాశాభిషేకం,స్వర్ణాభిషేకం,అరట్టు చక్రస్నానం ఊరేగింపు,వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పుష్కర బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి



**నార్నూర్ :** గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పేందోర్ దాదిరావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం హీరాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాదిగూడ మాజీ వైస్ ఎంపీపీ మర్సివానే యోగేష్, ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పేందోర్ సంతోష్, సర్పంచ్ రాథోడ్ కళ్యాణి, మేస్రం రాజు పటేల్, ఉప సర్పంచ్ మేస్రం దేవ్ రావ్, యూత్ అధ్యక్షుడు యాదవ్ రావ్,వాచ్మెన్ తదితరులున్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కారేపల్లి :** మారుతున్న సామాజిక, అనారోగ్య కారణాల వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై దృష్టి సారించాలని విశ్రాంత సీహెచ్‌వో రాజకుమారి అన్నారు. కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం పేరుపల్లి గ్రామంలో వారం రోజుల పాటు ఏర్పాటుచేసిన శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ పూర్వ కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రజలు అనేక విధానాలను పాటించే వారన్నారు. ప్రతి ఆచారం వెనుక ఆరోగ్యదాయక క్రియ దాగి ఉండేదని , తాత, ముత్తాతల నుంచి వస్తున్న సంప్రదాయ పద్ధతులు క్రమ క్రమంగా కనుమరుగవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న ఆహారపు అలవాట్లు ,శారీరక శ్రమ లేకపోవడం, పని ఒత్తిడి వెరసి చిన్న వయసులోనే రోగాల బారిన పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు. మూడు పదుల వయసులోనే మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు చుట్టుముట్టడంతో గుండె, కిడ్నీ, లివర్, కంటి సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారికి పౌషకాహారంపై సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది రక్త హీనతబారిన పడుతున్నారన్నారు. 16-25 ఏళ్లలోపు యువతులు ఎక్కువగా జంక్‌ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌ను మితిమీరి ఇష్టంగా తింటూ ఆకు కూరలు, పండ్లను విస్మరిస్తున్నారని ఆరోపించారు. డైటింగ్ చేయక పోవడం, త్వరగా గర్భం దాల్చడం, ప్రసవం అయిన తర్వాత బిడ్డకు నడుమ గ్యాప్ లేకపోవడంతో యువతులు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్. విజయ కుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ సుధారాణి, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులంటే ఉప్పనుకున్నావా, కాదు నిప్పు : రేవంత్ వ్యాఖ్యలపై కూనంనేని స్పందన

**ఇల్లెందు :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కమ్యూనిస్టులను ఉప్పుతో పోల్చడం సరికాదని కమ్యూనిస్టులు అంటే నిప్పు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఇల్లెందు పట్టణం జెకె కాలనీ సెంటర్‌లో సీపీఐ సీనియర్ నాయకులు ఏపూరి బ్రహ్మం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభ, స్థూప ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఇల్లందు ప్రాంతంలో ఏపూరి బ్రహ్మం సీపీఐ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. దేశంలో వంద సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ సిద్ధాంతాలు గురించి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి కమ్యూనిస్టులంటే ప్రస్తుతం ఉప్పులా ఉన్నారని ఉప్పు తక్కువగా ఉంటే కూర టేస్ట్ ఉండనట్లని, కమ్యూనిస్టుల గురించి మాట్లాడటం సరికాదని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల తరపున కమ్యూనిస్టులు పోరాడుతున్నారని అన్నారు. దేశానికి స్వతంత్రం రాక ముందు నుంచి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులేనని గుర్తు చేశారు.

